ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126
Redg. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

SHOES
TO MATCH ANY MOOD
ANY OCCASIONS
మెట్రో
ఫుట్ వియర్
అబిడ్‌సర్కిల్, స్టేషన్
రోడ్డు ఫోన్: 51944
Metro FOOTWEAR
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD
112424

సున్నితము, కష్టంలేని
సర్వీసుకు
గణేష్
రోలింగ్ షట్టర్స్
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-8-1024, ఆబిడ్‌గూడ సికింద్రాబాద్ ఫోన్: 77757

సంపుటి 11 : సంచిక 284 * సికిందరాబాద్ 22—7—1971 గురువారం * 6 పేజీలు 13 పైసలు

'పాకిస్తాన్ దాడి చేయడానికి తలపడితే ఇండియా కూడా ఒంటరిగా లేదు'

యాహ్యాఖాన్ ధోరణిపై వాఖ్యానిస్తూ రాజ్యసభలో స్వరణ్‌సింగ్ ప్రకటన

తెలంగాణా సమస్యపై సుబ్రహ్మణ్యంతో చెన్నారెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, జూలై 21 (పి టి ఐ)

తెలంగాణా సమస్యపై చర్చలు జరపడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యాక్షుడికి పంపిన సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం చెన్నారెడ్డి, తెలంగాణా ప్రాంత పార్లమెంట్ సభ్యులతో నేడు ఉదయం సంభాషణలు జరిపారు.

విధానిలో సహా కేంద్ర నాయకులతో తాను జరుపబోయే చర్చలకు సంబంధించిన విషయాలను వారితో శ్రీ చెన్నారెడ్డి చర్చించారు.

సుబ్రహ్మణ్యంతో చర్చలు

డాక్టర్ చెన్నారెడ్డి ప్రధానా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో తెలంగాణా సమస్యల గురించి చేసే సాయంత్రం చర్చలు జరిపినట్లు 'అంధ్రభూమి' విలేకరి తెలియ చేస్తున్నారు.

ఢిల్లీ, శ్రీమతి గాంధీతో చర్చలు జరిపే ముందు ఆయన సోమవారం శ్రీ కె సి పంతుకు లంచ్‌కు వెళుతారు.

అలివృద్ధి నిధులలో తెలంగాణాకు భాగస్వామ్యానికి, ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన తేలికగా జారకుండా నున్నదృఢ తరం చెయడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను కేంద్రనాయకులు, డాక్టర్ చెన్నారెడ్డికి సూచించే అవకాశం ఉన్నదని యు ఎస్ ఐ విలేకరి తెలియ జేస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో శ్రీ చెన్నారెడ్డి సంభాషణలు జరుపడానికి ముందుగా ప్రజాశాకామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలంగాణా సమస్యపై ప్రధాని నేడు రాత్రి చర్చలు జరుపుతారు

సరిహద్దుల వెంబడి పాంతాన్ని స్వాధీనం చేసుకొనే ఆలోచన లేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ జూలై 21 (యు.ఎన్.ఐ)

ఏదో ఒక మిషపై భారతదేశంపై దాడి జరుపడానికి సాహసించవద్దని, అటువంటి దుస్సాహసానికే పూనుకుంటే "మేము కూడా ఒంటరిగా లేమ"ని విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు పాకిస్తానను హెచ్చరించారు

శ్రీ ఎస్ కె గౌరి (ఏ ఎస్ వి) నోటీసు ఇచ్చిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ మంత్రి పైహెచ్చరిక చేశారు

పాకిస్తాన్ పెనిడెంటు ఇట్టి ప్రకటన చేయడం అసందర్భం - అవాంఛనీయం అని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. ఇట్టి ప్రకటనచేయడంద్వారా పాక్ పెసిడెంటు తనదేశ ప్రజలను, ప్రపంచ రాజ్యాలను తప్పుదారి పట్టించి మనదేశంపై దుర్మార్గ దాడికు సన్నాహాలుచేస్తున్నట్టు స్పష్టపడుతున్నదని ఆయన అన్నారు

భారత ప్రభుత్వం ఆత్మరక్షణ విధానానికి స్వస్తిచెప్పి తూర్పుబెంగాల్ కాందిశీకులకు పునరావాసం కల్పించడానికి కొన్ని ప్రాంతాలను స్వాధీనపరచు కోవాలని శ్రీ గౌరీ సూచించగా సభ్యులతొందరపడకుండా కొంచెం సేపు గహనం చూపాలని శ్రీ స్వరణ్‌సింగ్ ఉద్బోధించారు. అంతర్జాతీయ స్థాయిలో మనదేశానికి వ్యతిరేకంగా ప్రచారానికి ఉపయోగపడే మాటలు చెప్పి అనకూడదని ఆయన హెచ్చరించారు

తూర్పు పాకిస్తాన్‌లోని ఏభాగాన్నైనా స్వాధీనపరచుకోవడానికి భారతదేశం ప్రయత్నిస్తే తాను యుద్ధం ప్రకటించగలనని యాహ్యాఖాన్ బెదరించినమాట పాత కులకు విదితమే

స్వాతంత్ర్యోద్యమకారులుపాకిస్తాన్ ఆక్రమణనుండి బంగ్లాదేశ్ భూభాగాలను విముక్తం చేయడంలో విజయవంతమైతే దానిని మివగా తీసుకొని భారతదేశంపైన గనుక పాకిస్తాన్ దాడికి తలపడితే ఆత్మరక్షణ చేసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఆయన ఎకిబించారు

పాకిస్తాన్ భూభాగాలను స్వాధీనపరచుకోవాలన్న కోరిక భారతదేశానికి లేదని ఆయన స్పష్ట పరచారు

భారతదేశానికి వ్యతిరేకంగా జరుగుతున్నదే యుద్ధంలో పాకిస్తాన్ ఒంటరిగా ఉండదని యాహ్యాఖాన్ ప్రకటనలోని మాటకు సమాధానంగా "భారతదేశం కూడా ఒంటరిగా ఉండద"ని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు

దుర్మార్గక్రమణ నెదుర్కొనడానికి భారతదేశం సర్వసన్నద్ధంగా ఉందంటూ పదే పదే స్తున్న ప్రకటనలవల్ల యాహ్యాఖానకు పేనుపాకినట్టుగా లేదని మేం ఒంటరిగాలేమని యాహ్యాఖాన్ ప్రపంచ రాజ్యాలనుకూడా సవాల్‌చేశాడని శ్రీగౌరీ అన్నారు

యాహ్యాఖాన్ చెప్పినట్టుపూర్వపు అల్లరి దేశ గురించి అల్లరిపనిరహని ప్రభుత్వ మేంటా గహించదలచేదా అని పార్టీ బాక్ గౌరవ్యుడు శ్రీచి తాలను వర్ణించారు పాకిస్తాన్‌కు అండగా నిలిచేదేశాలేవైప్పాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

బంగ్లాదేశ్‌ను తమకు గురించేవన క్రిలేదని మంత్రి అన్నారు

ఇక పాకిస్తాన్‌వదానన్నిలిచే దళాలన్నీ అందరికీతెలిసిందేనని పాకిస్తాన్‌కుఅండగా నిలిసామని ఆయాదేశాలే ప్రకటించాయని అదేశాలపేరు చెప్పడంవల్ల ప్రయోజనముంటుందనిపించాను భావించదలంచేదని మంత్రి అన్నారు

శ్రీ ఎజ. కులకర్ణి (అ.కాం) అమెరికా రాయబారిని విమర్శిస్తూ ఆ దేశంలో మన రాయబారిని కిసీసం ఉరమాసాలపాలైనా ఉపసంహరించు కోవాలన్నారు. అది లాభంలేదని స్వయంగా పాకిస్తాన్ నుండే మన హైకమిషనరును ఉపసంహరించుకోలేదని, చైనాలో ఒక ప్రతినిధి ఉన్నారని ఒకదేశం విధానం మనకంగీకారయోగ్యంకాదనటమే తానరాయబారిని ఉపసంహరించు కోవడం సమంజసము కాదని ఆయన సమాధానం చెప్పారు

మనకుకూడా సహాయంచ్చే దేశాలు లేకపోలేదని పేరు చెప్పడం దేశశేయసుకు విహితంకాదని ఆయన శ్రీ లోక నాథమిశ్రా (స్వతంత్ర) కు చెప్పారు

కిసీసి పెకింగ్ ప్రయాణవారగానే చైనా రాజనీతిజ్ఞతను కామినూ శ్రీ స్వరణ్ సింగ్ ఎకిబించడం దేశశేయస్సుకు విహితంకాకపోగా హానికరమైనదని సీపీఐ సభ్యుడు శ్రీ రూపేష్‌గుప్త అన్నారు

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమ కారులకు భారత ప్రభుత్వం తోడ్పడలేదని కూడా ఆయన అన్నారు

సెప్టెంబర్ మాసంలో కాశ్మీర్‌పై దాడి చేయడానికి పాకిస్తాన్ జనరల్ అక్బర్

(మిగతా 6వ పేజీలో)

'కాన్ఫిడెన్షియల్ రిపోర్టుల' పద్ధతి రద్దుకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి నిరాకరణ

(అంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 21

ప్రభుత్వోద్యోగులపై 'కాన్ఫిడెన్షియల్ రిపోర్టుల' పద్ధతిని రద్దు చేయాలన్న సూచనను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విధానసభలో తిరస్కరించారు

"ఓపెన్ పేలీ" పద్ధతిని తమిళనాడు ప్రభుత్వం ఇటీవలనే ప్రవేశ పెట్టారని, ఒక ఏడాదిపాటు దీని పనితీరును గమనించిన అనంతరం, దీనిని ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రవేశ పెట్టవచ్చు అనే విషయాన్ని పరిశీలించ వచ్చునని ఆయన అన్నారు

ప్రభుత్వం "కాన్ఫిడెన్షియల్" పద్ధతిని ఉటీవలనే సవరించినదని ప్రస్తుత ప్రభుత్వోద్యోగి గురించి నిర్దిష్ట కాలంలో అదనపు రిపోర్టు తయారు చేస్తున్నదని ఆయన అన్నారు

"కాన్ఫిడెన్షియల్ రిపోర్టు" లను రద్దు చేసే విషయాన్ని అయిదో స్టాండింగ్ కమిటీకి ఒకప్పుడు పరిశీలించినదని ముఖ్యమంత్రి చెప్పారు బాగా చర్చించినమీదట ఈ పద్ధతిని ఉన్నది ఉన్నట్టుగా కొనసాగించటం మంచిదని భావించినట్టు ఆయన తెలియజేసారు

అయితే "కాన్ఫిడెన్షియల్ రిపోర్టుల" స్థానే "ఓపెన్ పేలీ" పద్ధతి ప్రవేశపెట్టాలని తమిళనాడు ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ఎస్ జి వోల సంఘం గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చినదని ఆయన పేర్కొన్నారు ఈ పద్ధతి ప్రకారం పై అధికారులు క్రింది వారి గురించి వ్రాసిన విషయాలు ఆయా ఉద్యోగులకు తమ పేరు సారని ఇవి గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఇదరికీ వర్తించునని ఆయన అన్నారు. తమిళనాడులో ఈ పద్ధతి ఒక ఏడాదిపాటు అమలు జరిగిన అనంతరం దీనిపై నిర్ణయం గైకొనవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం భావించినదని ముఖ్యమంత్రి వివరించారు

"అధికారులు ఇంటా బయటలతో తగాదాలవల వచ్చిన కోపం ప్రభావం వారు తమ కింది ఉద్యోగులపై తీయారుబేసే కాన్ఫిడెన్షియల్ రిపోర్టులపై తరచుగా పడుతున్నదనే విషయం ముఖ్యమంత్రికి తెలుసా?" అని జనసంఘ్ సభ్యుడు శ్రీ ఎ. మాధవరావు ప్రశ్నించారు

కొందరు అధికారులు తమ క్రింది వారిపై రిపోర్టులు రాసేటప్పుడు అస్పష్టమైన పదజాలం ఉపయోగిస్తున్నారనేది ఈ పదత మీద ప్రధాన విమర్శ అని ముఖ్యమంత్రి చెప్పారు అధికారులు తమ కింది వారికి వ్యతిరేకంగా రాసిన రిమార్కులు నన్నింటినీ ఆయా ఉద్యోగులకు పంపి వారి నుండి సంజాయిషీలు తీసుకుని కాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో పెట్టాలని ప్రభుత్వం ఇప్పుడు ఆదేశించినదని ఆయన అన్నారు.

క్రింది ఉద్యోగుల పని గురించి ప్రత్యేక రిపోర్టు తయారు చేసున్నప్పుడు కూడా కాన్ఫిడెన్షియల్ రిపోర్టు పద్ధతిని కొనసాగించాలా? అని మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య ప్రశ్నించారు గత కొద్ది సంవత్సరాలలో

(మిగతా 2వ పేజీలో)

హకీంపేటవద్ద టాక్సీడ్రైవర్ హత్య

నగరంలో టాక్సీలు, ఆటోలు సర్వీస్

(అంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 21

నగరంలో నేడు టాక్సీలగానీ, ఆటోలగాని నడపలేదు దాదాపు రెండువేల వాహనాలు డ్రైవర్లు సమ్మెకు దిగారు

నిన్నరాత్రి ఒక టాక్సీని నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు, సికిందరాబాదు రిజిస్ట్రేషన్ పద్ధతిలోనుండి ఎంగేజ్ చేసుకొని హిమాయత్ నగర్ టాక్సీ డ్రైవరు శివం నేడు ఉదయం హకీంపేట సమీపంలో పామిర్ పేట రోడ్ పీద పడిఉండగా కనిపించినది

పోలీసుల కథనం ప్రకారం సయ్యద్ భాజా అనే ఈ టాక్సీ డ్రైవరు బాండ్ లైన్స్ నివాసి మొన్ననే టాక్సీ డ్రైవరుగా నియమితుడైనాడు ఆతని టాక్సీస్టాండు నారాయణగూడ

నిన్న సాయంకాలం దాదాపు 8-30 గంటలసమయంలో సికిందరాబాదునుండి నలుగురు వ్యక్తులు సయ్యద్ భాజా టాక్సీలో కూర్చున్నప్పుడు స్టేషనులోని కొందర టాక్సీడ్రైవర్లు అభ్యంతరం చెప్పారట హకీంపేట సికిందరాబాదు సమీపంలోనుండి హైదరాబాదుకుచెందిన టాక్సీవారు అద్దె యాజిమానులను తీసుకొస్తున్నారు అద్దె యాజమానులు అయితే సయ్యద్ భాజా బాగా మాట్లాడి పీడలు అప్పిం చారన్న ఉపసంహారం చుకున్నారట

ఈ నలగురు వ్యక్తులో ఒకరివద్ద నున్న నూటికెనును సయ్యద్ భాజా స్వయం గా డిక్కీలో పెట్టారని టాక్సీ డ్రైవరు చెప్పారు

అపహరుండవనున్న ఒకలారీడ్రైవరు సయ్యద్‌భాజా బండపూకు నేటి తల వారుమాసి ఈ సంగతి చెప్పాడని సంగతి తతయగానే టాక్సీడ్రైవర్లసంఘం నాయకులు హుటాహుటిగా అక్కడికి వెళ్ళి పోలీసులకు తెలియపరచారని వీరు చెప్పారు.

కడుపులో బాకుతో పొడిచిన గాయాలతో ఎర్రకిలాపడి కున్న సయ్యద్ భాజా శవాన్ని చూసినట్టు గుండెమీద నొక్కి పీడికొడ నట్లుగా గాయాలున్నట్టు, శవానికి దాదాపు 150 గజాలదూరంలో

(మిగతా 2వ పేజీలో)

60 లక్షల అపహరణ ఉదంతం:

నాగరాలా కేసుపై పునర్విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 21 (యు ఎన్ ఐ)

మాజీ సెనికోద్యోగి కెప్టెన్ నాగర్వాలా స్టేట్ బ్యాంక్‌ను మోసగించినట్లుగా వచ్చిన అభియోగంపై దిగువకోర్టు శిక్షను తోసివేస్తూ పునర్విచారణ జరగాలని జలా సమన్వీజడ్జి శ్రీ ఆర్ ఎస్ అగర్వాల నేడు ఆదేశించారు

నాలగేళ్ళ కిందట కాలాగారికి జరిమానా విధించి డగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై నాగర్వాలా చేసిన అపీలును ఆమోదిస్తూ, ఈకేసును న్యాయబద్ధమైన రీతిలో విచారణ జరపవలసిందిగా శ్రీఅగర్వాలా సిఫార్సు చేశారు

బ్యాంకునుండి 61 లక్షల రూపాయలు తన పరం చేయవలసిందిగా చీఫ్ బ్యాంక్ చీఫ్ క్యాషియర్ శ్రీవి వి వల్లీ తాను మోసగించినట్లుగా నేరం ఒప్పుకోవటం స్టేట్ మెంట్ ఇచ్చిన పిమ్మట మే 27వ తేదీన నాగర్వాలాకు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఖైదు విధించారు

పోలీసు ప్రలోభం కల్పించి తననుండి నేరం ఒప్పుకోటట్టున్నట్టు స్టేట్ మెంటు రాబట్టారని నాగర్వాలా అపీలులో పేర్కొన్నారు.

తనపై వచ్చిన అభియోగాలనుగురించి నిందితుడు యే చించుకొనడానికి వ్యవధి ఇవ్వకుండువలె శ్రీ కన్నా న్యాయస్థానంలో జరిగిన విచారణ పద్ధతిని ఉల్లంఘించినదని నాగర్వాలా తరపున న్యాయవాది వాదించారు విచారణ క్లుప్తంగా ముగింపబడినీ, ఆ సమయమంతా రెండు సిటింగులలోనే విచారణ కోర్టులో ముగిసిందని న్యాయవాది వాదించారు

"మే 27 వ తేదీనాడు జరిగిన విచారణా కార్యక్రమాలపై కిమం తదు పరి అపీలుదారుకు (నిందితుడు) శిక్షవిధించి నా దృష్టిలో విశ్వాసం కలించేవిధంగా లేవు నేరం ఒప్పుకోలు ప్రాథమికమైనదే నేర నిర్ణయాన్ని ఒకపరచడం క్షేమంకాదు" అని న్యాయము రి వ్యాఖ్యానించారు

"ఈ కేసుకు సంబంధించిన వాస్తవాంశాలు, పరిస్థితులదృష్ట్యా మే 27 వ తేదీ విచారణ ఉదంతాలు, అనవసరమైన తొందరపాటుతో జరిగాయి సీ, న్యాయానికి భంగం కలిగిందని" భావిస్తున్నట్టు న్యాయమూ రి పేర్కొన్నారు

నేరం ఒప్పుకొటూ నిందితుడు ప్రకటనలేసినపిమ్మట సి ఆర్ పి సి 173 వ సెక్షన్ కింద వ్యక్తులను నిందితునికి అందచేసిన పిమ్మట అతడునిబ్బరంతో తానేమీ చేసున్నదీ యోచించుకొనే వ్యవధిని కేసు విచారిస్తున్న మేజిస్ట్రేట్ ఇచ్చి ఉండవలసిందని న్యాయమూ రి అన్నారు

న్యాయమూ రి తీర్పులో ఇంకా యీ విధంగా వ్యాఖ్యానించారు:-

"261-ఎ (సి ఆర్ పి సి) సెక్షను నిబంధనలను సవ్యంగా అనుసరించలేదనీ, తత్ఫలితంగా న్యాయవిచారణ

(మిగతా 6వ పేజీలో)

సూతన పరిశ్రమలను స్థాపించే వారికి సంపూర్ణ సహకారం

ఉత్పత్తిదారుల సంస్థ సమావేశంలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హామీ

(అంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 21

రాష్ట్రంలో నూతన పరిశ్రమలను నెలకొల్పదలచిన వారికి, పాతవాటినివిస్తరించదలచిన వారికి, ప్రభుత్వ సహాయాన్ని అందించడానికి సాధ్యమైన యత్నాలన్నీ చేయగలదని ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రకటించారు.

ఇక్కడ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్ర వదేశ్ సెంట్రల్‌లో అఖిలభారత ఉత్పత్తిదారుల సంస్థ త్రైమాసిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి బ్రహ్మానన్దరెడ్డి శ్రీఘ్రంగా అభివృద్ధిచేసే కృషిలో పాలు పంచుకోవలసినదిగా పారిశ్రామికులను ఆయన ఆహ్వానించారు

రాష్ట్రపారిశ్రామికాభివృద్ధికిగల బృహత్తర అవకాశాలను వివరిస్తూ ముఖ్యమంత్రి పరిశ్రమలు తయారుచేసున్న జిల్లాలవారీ పథకాలతో బాటు, అభివృద్ధిగతిని వేగంచెయ్యడానికి రాష్ట్రప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకొంటున్నదని అన్నారు

మనరాష్ట్రంలోని వ్యావసాయిక ఆర్థిక వ్యవస్థలో గొప్పమార్పులు వస్తున్నాయని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా దేశం ఆర్థిక వ్యవస్థపరిణామం చెందుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు.

దేశంలోని పరిణామశీల పరిస్థితి ఆంధ్రదేశ్ ప్రతిబింబిస్తే, ఈ పరిణామశీలపరిస్థితి పారిశ్రామికాభివృద్ధికి అనేక మార్గాల అవకాశాలు కలుగజేసినదని ముఖ్యమంత్రి అన్నారు

పారిశ్రామికులు ముందుచూపుతో వ్యవ

(మిగతా 6వ పేజీలో)

పదవీతోద్యోగులకు సమ్మెకాలానికి జీతం ఇవ్వాలని విజ్ఞప్తి

(అంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 21

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జరిపిన నిరోజుల కాలానికి పూర్తి జీతాలు చెల్లించాలని రాష్ట్ర విధానసభలో నేడు పలువురు సభ్యుల కోరారు

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై నేడు జరిగిన చర్చలో బంగ్లా దేశ్‌కు సహకారం గురించేకాక కేంద్రంపై ఒత్తిడి తెచ్చేకరారాలని కూడా పలువురు సభ్యులు కోరారు.

పత్రికా సభ్యులతోపాటు అధికార కాంగ్రెస్ సభ్యులు కూడా పైవిధంగా అంశాలను బహిరంగ ప్రసంగించారు

శ్రీ పూల సుబ్బయ్య (పీకి మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతీయ సమితికి చిత్తశుద్ధిమైన అధికారాలు ఇవ్వాలనీ, ఆంధ్రదేశ్ విరిధిలోనే తెలంగాణా సమస్యను పరిష్కరించాలని అన్నారు

తెలంగాణా సమస్య పరిష్కారానికి సానుకూల వాతావరణం ఎంతో సుముఖంగా ఉన్నదని ఆయన అన్నారు సర్వీసుల విభజన, ముల్కీ నిబంధనలఅమలుకు డా తెలియాలని, అయన అన్నారు

దారిద్ర్యం నిరుద్యోగం దరిలేకుండా దరవేంటి కేంద్ర సమస్యలను గుర్తుచేసి పరిష్కారానికి ప్రభుత్వం పరిపాదించిన చర్యలను గుర్తుకాని గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించకపోవడం విచారకరమని అన్నారు పట్టభద్రోద్యోగులసమ్మెను బలపరుచు సమ్మెకాలానికి పూర్తిజీతాలివ్వాలని శ్రీసుబ్బయ్య అన్నారు లంగాణాకు కరణాలకు సహాయం పంపక పోవడంపట్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు

ప్రభుత్వం ప్రకటించిన కార్మికసంబంధాల బిల్లు కార్మిక వ్యతిరేకమని శ్రీ పూల సుబ్బయ్య విమర్శించారు

బంగ్లాదేశ్ శరణార్థులను ఏపరాష్ట్రంలోనికి రానివ్వరాదని వారు తమ యీరాష్ట్రం వసే అరాచకపరిస్థితులు ఏర్పడతాయని శ్రీ ఎ వి రావు అన్నారు

ఉపాధి కల్పన విషయంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు.

మోటారు వాహనాల ఇన్సూరెన్సు ఇంకా సీధ్రు పోలీసు అధికారులలో అతినీతి పెచ్చు పెరిగి పోయినదని శ్రీ మాధవరావు అన్నారు

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ గొతు లక్ష్మన్న మాటాడుతూ ప్రజాస్వామ్యం అనవసరంగా పరిపాలన ప్రతిపక్షాల వి తాయని భావించకుండా ప్రభుత్వోద్యోగుల పట్ల ఒక సహానుభవం కైకరి విధనాలని విజ్ఞప్తి చేసారు

సమ్మెకాలానికి జీతం చెల్లించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేసారు

అల్పసంఖ్యాకులకు ఒక రిపోర్టు సౌకర్యాలు కల్పించాలనే దేశాలకు చుడాలని ఎంబాసీల ద్వారా పాలకుల లక్ష్యాలు ప్రజల కోరికలు తెలియజేయాలని శ్రీ లచ్చన్న కోరారు

పశువులకు పశు పిండికి కుక్క చోక్కు ఉపయోగిస్తున్న పర్వాటు చేయాలన్నారు

గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులను కాగితాలపై తయారుచేయడంతో సరికాదనీ వాటిని అసలులేకేటట్టు చూడాలని ఆయన అన్నారు బంగ్లాదేశ్‌ను కేంద్రం ఎంతో గుర్తించాలనికూడా శ్రీ లచ్చన్న పేర్కొన్నారు

ఎమ్మెల్యేలకు ఎంపీలకు జీతాల పెంపుదల విషయంలో ప్రభుత్వం నిర్ణయాన్ని మారుకోవాలని శ్రీ కె అంజయ్యరెడ్డి కోరారు.

అసెంబ్లీలు సమావేశానికి ఎక్కువ సమయం కేటాయించాలని శ్రీ పాలకొండ వెంకటనారాయణ కోరారు

విద్యార్థులను పరీక్షలలో తప్పించకూడదన్న నిర్ణయం ఎన్నికలలో జరిపిన పనులయినట్టుగా ఉన్నదని శ్రీ పి సి కేశవరావు ఆరోపించారు

పరిశ్రమలలో ఉక్కు ఫ్యాక్టరీ పనిపోయి జరగడంలేదన్నారు కూకట్‌పల్లి పరిమిత లిమిటెడ్ అమలు చేయాలన్నారు

రైతులకు ఇచ్చిన పట్టాలను రద్దుచేస్తూ దాకా పనులు చేయరాదని కోస్తాంధ్రలో డ్రైనేజి పథకం అమలు చేయాలని శ్రీ కె పకీరప్పారావు అన్నారు

శ్రీ పి గోవిందరెడ్డి ప్రగతి కోటయ్య పి వెంకయ్య, ఎల్ సత్యనారాయణరాజు శ్రీమతి ఈశ్వరీబాయి కూడా ప్రసంగించారు

పదంగల్‌లో లాఠీచార్జి జరగలేదని హోంమంత్రి వివరణ

ప్రజాసమితి సభ్యుల వాదనా తీర్మానానికి అనుకూలంగా అసెంబ్లీలో ఏడు రూలింగ్

(అంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 21

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డియీనెల 18వ తేదీన వరంగల్ వచ్చినప్పుడు లాఠీచార్జి జరిపారని అరెస్టుచేశారని ప్రజాసమితి తెలంగాణా ప్రజాసమితి తీసుకు వచ్చిన వాయిదా తీర్మానాల ప్రవేశానికి అనుమతి ఇవ్వాలని అనే అంశంపై రాష్ట్ర విధానసభలో నేడు తీవ్ర వాగ్వాదాలు జరిగి, జరిగాయి

సుమారు గంటసేపు గందరగోళం జరిగినది

హోమ్ మంత్రి శ్రీ జె వెంగళరావు ప్రజాసమితి సభ్యులపై ధ్వనులతో ఎదురు సవాళ్ళతో వాదోపవాదాలు సాగాయి తీర్మానానికి అనుమతి ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులందరూ ఏకాభిప్రాయం ప్రకటించగా ప్రతిపక్ష సభ్యులు జరిపినట్టుగా విరంగా లాఠీచార్జి జరగలేదని కాసేపు సభ్యులకు కాని మెరివ్వడానికి అవకాశమివ్వలేదని హోంమంత్రి శ్రీ వెంగళరావు తాదింపారు

దానితో ప్రతిపక్ష సభ్యులకు బాగా కోపంవచ్చినది వాయిదా తీర్మానం జరపిం చాలనిలేదా కాననన్న సభ్యులకమిటీనిఏర్పాటు చేసి నివేదికలు పంపి విచారణ జరిపించాలని వారన్నారు

ఈ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టడానికి అనుమతి విషయంపై చర్చావు జరిపించాలనే ప్రతిపక్ష సభ్యులు కోరిన పై డివ్యూటిస్పీకర్ రూలింగ్‌ను రద్దుచేయాలనే వాయిదా తీర్మానం

శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ జి. రాజారాం, శ్రీ ఎం మాణిక్యరావు-తదితరులు ప్రజాసమితి సభ్యులు కలసి యీ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఈతీర్మానం ప్రవేశపెట్టడానికి అనుమతి ఇవ్వాలని శ్రీ రాజారామ్ వాదిస్తూ ఇది ప్రజలకు ఎంతగానో సంబంధించిన విషయమని కాంగ్రెసుతంగా ఆదేపణ తలియచేయడానికి సమావేశాలు జరుపడానికి ప్రజలకు గల హక్కునకు యీ సంఘటనల వల్ల భంగంవాటిలినదని అన్నారు.

వరంగల్ వచ్చిన ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించడానికై శాంతియుతంగా ఒక ఊరేగింపు తీసారు పోలీసుల అనుమతితో వారు వెడి కూరంగా లాఠీచార్జి జరిపినట్లు ఆరోపణలు లేవు ఇరుకైనగా శ్రీ ఎరుపోత్తమరావు శ్రీ నరసింహారావుయితో సహా 40 మందిని పోలీసులు అరెస్టుచేసారు పట్టణంలో నిషేధాజ్ఞలు అమలులోవు పోలీసుల శోక్షం చేసుకోవలసిన అగత్యం కల్పించే అల్లర్లు ఏవీ జరిగలేదు కిష్కింధు చర్యలు అంతకన్నాలేవు యీ పరిస్థితులలో పోలీసుల శోక్షం లాఠీచార్జి కేవలం అన్యాయం,అనవసరంఅని శ్రీ రాజారాం అన్నారు

స్థానికంగా ఉన్న సంఘవ్యతిరేక శక్తులు ఏర్పాటుచేసిన ఒక సభలోపాల్గొనడానికి ముఖ్యమంత్రి వచ్చినతరుణంలో పోలీసులు పక్షపాత రహిత నిగుచేటని జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే అధికార కాంగ్రెస్‌కానన

(మిగతా 2వ పేజీలో)

దొంగ రవాణా చేస్తున్న 23 వేల బస్తాల బియ్యం పట్టివేత

నెల్లూరు, జూలై 21 (పి టి ఐ)

బిట్రగుంట గూడూరు రైల్వేస్టేషనులో 24 రైల్వే వ్యాగన్లలో నింపిన 18 లక్షల రూపాయలు విలువచేసే 23 178 బస్తాల బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు

తాడేపల్లిగూడెం గుడివాడల నుండి కిరణాలు ఈ బియ్యాన్ని దొంగరవాణా చేస్తున్నట్టు తెలుస్తున్నది

సమితి పరిశీలకుల నియామకానికి ఇండియా విముఖత

న్యూఢిల్లీ, జూలై 21 (పి టి ఐ)

భారతదేశంలో బంగ్లాదేశ్ నరిహద్దు ప్రాంతాన ఐక్యరాజ్యసమితి పరిశీలకులను నియమించాలన్న సూచనను మనదేశం తిరస్కరించినట్టు అధికార వర్గాల వల్ల తెలుస్తున్నది.

ఈ సూచనకు అనుకూలంగా విచారం చేసినట్టయితే తాము దానిని "అమిత చర్యగా" భావిస్తామని భారతదేశం పలు దేశాలను హెచ్చరించినది.

కోస్తాంధ్రలో అవశ్య పదార్థాల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదన

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(అంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 21

రాష్ట్రంలోని కోస్తా జిల్లాలలో ఉప్పు, రసాయనపదార్థాల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకుగల అవకాశాలనుగురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

రాష్ట్రపరిధిలో నేడు శ్రీ టి నిరంజనరావు అగరిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ విషయాలు రాష్ట్రప్రభుత్వపరిశీలనలో ఉన్నట్టు ఆయన అన్నారు

ఉప్పు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకుగల అవకాశాలు గురించి ఇటీవల పరిశీలన జరపవలసి ఉన్నందున ఆ రాష్ట్

పంచాంగం

గురువారం, జూలై 22

స్వ సి శ్రీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర ఆషాఢ అమావాస్య మధ్యాహ్నం గం 2-45 నిల వరకు తదువరి శ్రావణ శుక్ల పాడ్యమి పునర్వసు ఉదయం గం 10-45 నిల వరకు తర్వాత పుష్యమి వర్జ్యం సాయంత్రం గం 7-11 నిల నుండి గం 8-52 నిల వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహ వసతియందు మార్పులకూ, శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహముల కొనుగోలు చేయుటకు ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ విహారంగ సభలకూ శుభముకాదు

వ్యాపార రంగం:- వెండి బంగారములు, యథాతథముగా నుండును నూనెలు, నూనెగింజలు, ప్రతి జనవరి స్థాకులు, షేర్లు ధర తగ్గును.

ఆంధ్రభూమి

గురువారం, 22 జూలై 1971

పాక్ సైనిక నియంత బెదరింపు

భారత దేశంపై యుద్ధం ప్రకటిస్తానని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్ బెదిరించారంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. పాకిస్తాన్ నాయకులు ఇటువంటి ఎత్తుగడలకు దిగడం పరిపాటి పైగా ఇప్పుడు యాహ్యాఖాన్ చాలా ఇరకాటపు పరిస్థితిలో చిక్కుకున్నారు బంగ్లాదేశ్‌లో ముక్తిఫౌజ్ దాడులు పాక్ సైనిక నియంతలను చాలా క్రుంగదీసినవి పరిస్థితి మామూలు స్థితికి వచ్చే అవకాశాలు. ఆశలులేవు అందుచేత పోరాటాన్ని విస్తరింపజేసి పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వారి తాపత్రయం

బంగ్లాదేశ్‌లో ఏ భాగాన్నేకాని భారతదేశం ఆక్రమించుకునే పక్షంలో అంటూ తమ బెదరింపునకు యాహ్యాఖాన్ జోడించిన షరతు అర్థరహితమైనది. శరణార్థులు అనంతంగా తరలి వస్తున్నందున అదుర్దా చెందిన రాజకీయ వాదులు కొందరు ఆ శరణార్థుల పునరావాసానికి బంగ్లాదేశ్‌లోని కొంత భూభాగాన్ని స్వాధీన పరచుకోవాలనే సూచనలు చేసిన మాట నిజమే అధికారంలో ఉన్న నాయకులకూడా తగు సమయం వచ్చినప్పుడు చర్య తీసుకోడానికి వెనుకాడమని, పరిస్థితిని ఎదుర్కోడానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోలేదని ప్రకటించిన మాట నిజమే కాని బంగ్లాదేశ్ భూభాగాన్ని ఆక్రమించుకోడానికిగాని మరో విధంగా పాకిస్తాన్‌పై చర్య తీసుకోడానికిగాని ఢిల్లీ ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. మరి యాహ్యాఖాన్ ఈ బెదరింపులకు దిగడానికి కారణమేమి?

బంగ్లాదేశ్‌లో పరిస్థితి నానాటికి క్షీణిస్తున్నది పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను బాగా క్రుంగదీస్తున్నది అమెరికావంటి అగ్రరాజ్యాలు, మత పక్షపాతంతో వ్యవహరించే ఇతర రాజ్యాలు కొన్నింటి సహాయం లభిస్తున్నందున పాకిస్తాన్ ఇంకా నిలద్రొక్కుకుని ఉండగలుగుతున్నది. కాని ఈ పరిస్థితి ఇలా ఎంతో కాలం కొనసాగడానికి వీలులేదు. పైగా బంగ్లాదేశ్‌లో ఐక్యరాజ్యసమితి పర్యవేక్షకులను ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. స్వయాన అమెరికాయే ఈ ప్రయత్నం చేస్తున్నది ఇది జరిగిననాడు పాక్ సైనిక నియంతల నిజస్వరూపం పూర్తిగా బయటపడుతుంది

ఇదివరకే పాశ్చాత్యదేశాల పత్రికా విలేకరులు స్వయంగా బంగ్లాదేశ్‌లో పర్యటించి, అక్కడి పరిస్థితిని పరిశీలించిన తర్వాత అక్కడ జరుగుతున్న మారణహోమాన్ని గురించి తమ దేశీయులకు చాలా వరకు తెలియపరచారు. అయినప్పటికీ గత ప్రచారం దృష్ట్యా పాశ్చాత్యదేశాల వారు పాకిస్తాన్ విషయం వచ్చేసరికి భారత దేశానికి ఎంతో కొంత దోషాన్ని అంటగట్టకుండా ఉండలేకపోతుంటారు. పైగా అవామీలీగ్ నాయకుడు శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్‌ను ఎన్నికలకు ముందునుండి కూడా దేశద్రోహిగా చిత్రీకరిస్తూ భారతదేశం ప్రోద్బలంతోనే ఆయన విద్రోహానికి ఒడిగట్టాడని పాక్ నాయకులు ప్రచారం చేస్తూ వచ్చారు. చివరకు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకించడం భారతదేశం సానుభూతిని ప్రకటించడంతో అనుమానించే వారికి మరికొంత ఆధారం దొరికినది

ఈ సాకునే వినియోగించుకుని పోరాటాన్ని విస్తరింపజేసి 1965లో వలెనే మరోసారి ప్రపంచ దేశాల సానుభూతి సహాయాలను సంపాదించుకోడానికి పాకిస్తాన్ నాయకులు ప్రయత్నిస్తున్నారు గతంలో వారికి ఇటువంటి ఎత్తుగడలవల్ల లాభం చేకూరింది.

పైగా పశ్చిమ పాకిస్తాన్‌లో కూడా బంగ్లా విప్లవ జ్వాలలు అక్కడి మైనారిటీ వర్గాలకు కొంచెం వేడి పుట్టిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఫకూన్‌లు, సింధీలలో కొంత అలజడి ప్రారంభమైనది వారి ఆశలు, ఆకాంక్షలుకూడా సైనిక నియంతల పరిపాలనలో తీరే అవకాశాలు లేకపోయినవి అందుచేత ఇప్పుడు భారతదేశాన్ని రంగంలోకి లాగి 'జెహాద్' అన్న నినాదం చేసే అది కనిపిస్తుంది పశ్చిమ పాకిస్తాన్‌లో నన్న సమైక్యతను సాధిస్తుంది బంగ్లాదేశ్ ప్రజలు ముస్లిములయినా కూడా మతంపేరు వినగానే శివమెత్తిపోయే స్థితిలోలేరు అయినా ప్రయత్నించి చూడటంలో తప్పేమీలేదని యాహ్యాఖాన్ భావించి ఉండవచ్చు

యాహ్యాఖాన్ లాభనష్టాల గురించి ముందుగానే బేరీజు వేసుకుని ఉంటాడు సైనికుడు గనుక సైనిక చర్యలో గల లోటుపాట్లు ఆయనకు తెలియనివికావు పైగా పాకిస్తాన్ ఈ చిక్కులలో ఏకాకిగా మిగిలిపోదు అని కూడా ఆయన స్పష్టం చేశారు. అంటే చైనావలె బహిరంగంగా పాకిస్తాన్‌ను సమర్థించే దేశాలతోపాటు, మాటలేకుండా ఆచరణలో వారికి అండగా నిలిచే దేశాలు ఉన్నాయన్న ధీమా కనబడుతూ ఉన్నది మనము ఎన్ని ఆక్షేపణలు తెలిపినా లెక్కచేయకుండా అమెరికా ఆయుధ సరఫరాను కొనసాగిస్తుండటం ఈ ధీమాకుగల కారణాలలో ఒకటి కావచ్చు మధ్యవర్తిత్వమనే పేరిట కొన్ని పశ్చిమ రాజ్యాలు ఈ సమస్యలో భారతదేశాన్ని ఒక కక్షిదారుగా చేయడానికి యత్నించడంకూడా కారణం కావచ్చు

లోక్‌సభలో విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ ప్రకటించినట్టు బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించేటట్టు ప్రపంచ రాజ్యాలు, ప్రత్యేకించి ప్రజాస్వామ్యంలో విశ్వాసంగల రాజ్యాలు పాకిస్తాన్‌పై ఒత్తిడి తీసుకురావాలి కాని ఈ మంతనాలు దేనికి మనకు సంబంధించినంతవరకు శరణార్థుల భారం తగ్గడం ఒక్కటే సమస్య శరణార్థులు తిరిగి వెళ్లడానికి బంగ్లాదేశ్‌లో అనుకూలమైన వాతావరణం ఏర్పడితే తప్ప మన సమస్య పరిష్కారంకాదు. అటువంటి వాతావరణం ఎన్నికైన ప్రతినిధులకు అంటే శ్రీ ముజిబుర్ రహమాన్ ప్రభృతులకు అధికారం లభించి, స్థిరపడినప్పుడుకాని ఏర్పడదు అందుకు తగిన ప్రయత్నం ఈ మిత్రరాజ్యాలవారు చేయాలి. లేనప్పుడు పాకిస్తాన్ సాహసాన్ని ప్రదర్శించబోతే శ్రీ స్వరణ్‌సింగ్ హెచ్చరించినట్టు శక్తికొద్దీ ఎదుర్కొనడంతప్ప మనం చేయగలిగినదేమీలేదు.

చంద్రలోకంలో కారు విహారం

భూమి ప్రథమంగా మానవులు చంద్ర గోళంమీద కాలిడి అక్కడ నడక సాగి చివచ్చిన తరువాత సరిగ్గా రెండు సంవత్సరాల 11 రోజులకు ఇద్దరు అమెరికన్ వ్యోమగాములు చంద్రలోకంలో కారులో సంచారం చేయనున్నారు ఇటువంటి కారు ప్రయాణం ఇంతవరకూ మానవ చరిత్రలో ఎవరూ చేయలేదు దీనితో అంతరిక్షంలో ఆటోయుగం (కార్ యుగం) ప్రారంభమవుతుంది

వ్యోమగాములు డేవిడ్ ఆర్ స్కాట్, జేమ్స్ బి. ఇర్విన్ జూలై 31న చంద్ర గోళంమీద ఇటా కారుపయ ఇంచక్రారు వీరు అపోలో-15 యాత్రలో వెళ్ళి చంద్ర నౌకలో చంద్రనేలమీద దిగిన తరువాత 15 గంటలకు ఈ కారు ప్రయాణం జరుగవలసి ఉన్నది

వీరు తమ చంద్రనౌక నుంచి ఈ కారును చంద్ర నేలమీదకు దింపుతారు. ఈ కారును అక్కడి పరిస్థితులకు అనువుగా తయారుచేశారు. జీపులాగా కనుపించే ఈ కారుకు 'రోవర్' అని పేరుపెట్టారు చంద్ర నేలమీద అటూ ఇటూ తిరిగి శాస్త్ర ప్రయోగాలు చేయడానికి మూడుగ్గ ఫోటోలు చూడటానికి గానించే విహారానికి ఈ 'రోవర్' పనికివస్తుంది మానవుని అంతరిక్షయాన చరిత్రలో దీనితో మరొక అధ్యాయం ప్రారంభమవుతుంది

ఇవ పటివరకు చంద్రలోకానికి వెళ్ళిన వారు అక్కడొక విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కనీ వినీ ఎరుగనంత ఆధునికమైన ప్రయాణ సాధనంలో వారు భూనిమంది దివికి వెళ్ళుతున్నారు తీరా వెళ్ళి అక్కడ చంద్రగోళంమీద దిగిన తరువాత కాలినడక అనే అతి పురాతన (ఆదిమ) ప్రయాణపద్ధతితప్ప వేరే అవకాశం ఉండటంలేదు. ఇప్పుడు రోవర్ అవతరణతో ఈ సమస్య తీరుతుంది

దీనిని అంతరిక్ష శాస్త్రవేత్తలు లూనార్ రోవింగ్ వెహికల్ (చంద్రలోక విహార శకటం) అని అంటున్నారు ఈ రోవర్ సహాయంతో అమెరికన్ వ్యోమగాములు ఇదివరకు వెళ్ళి వున్నవారికంటే చంద్ర గోళంమీద ఎక్కువ ప్రదేశాన్ని తిరిగి పరిశీలించగలుగుతారు ఎక్కువ పరిశోధన సామగ్రిని మోసుకు వెళ్ళగలుగుతారు ఇక్కడ భూలోకంలో యాంత్రిక సౌకర్యాలు వచ్చి మనం వెన్నువిరిగే బరువుపనులు చేయవలసిన అవసరం తీరనటే అక్కడకూడా పనులు సుకరమవుతాయి

చంద్రగోళంమీద దిగిన మొదటి మానవులు-అపోలో-11 వ్యోమగాములు, నీల్ ఆమ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్‌లు 1969 జూలైలో అక్కడికి వెళ్ళినప్పుడు తమ చంద్రనౌకనుంచి 200 అడుగుల మేరకు మాత్రం అటూఇటూ వెళ్ళగలిగారు ఆ తరువాత అపోలో-12 యాత్రికులు 1400 అడుగులదూరం వరకు నడవగలిగారు కాగా 1971 ఫిబ్రవరితో వెళ్ళివచ్చిన అపోలో-14 చంద్ర యాత్రికులు 3800 అడుగుల దూరం వరకు విహరించివచ్చారు

ఇప్పుడు అపోలో-15 యాత్రికులు ఈ రోవర్ సహాయంతో ఇంకా దానికిఅయిదు రెట్లు దూరం చంద్ర మైదానంలో తిరుగగలుగుతారు అది కూడా సుకరంగా శ్రమలేకుండా తిరుగగల్గుతారు అంటే వారికి ప్రాణభయమవు, చల్లనినీరు ఒర్పుతక్కువగా ఉంటుంది

రోవర్ గంటకు 10 మైళ్ళ వరకు వేగాన్ని అందుకోగలదు 46 మైళ్ళ దూరం వెళ్ళగలదు భద్రతకోసమని వ్యోమగాముల గంటకు అయిదుమైళ్ళ మించినవేగం వెళ్ళరు చంద్రనౌకనుంచి అయిదుమైళ్ళదూరం దాటి వెళ్ళరుకూడ తమ చంద్రనౌకచుట్టువట్టవృత్త మార్గంలో తిరుగుతూ పరిశీలనలు జరుపుతారు అట్లా అయితే, అవసరమైనప్పుడు త్వరగా నౌకను చేరుకోవచ్చు ఈ పరిమితులు అన్నీ ఉన్నప్పటికీ వారు దాదాపు 28 చదరపుమైళ్ళమేర ప్రదేశాన్ని తిరిగి చూడగల్గుతారు అంటే కాలినడకను వారు చూడగల్గినదానికి రెట్టింపుమేర ప్రదేశాన్ని చూడగలరు

రోవర్ మామూలు కారువంటిది కాదు ఈ కారు బరువు 440 పౌనలు (భూలోకమునికలో) మాత్రమే అయితే ఇది తన బరువుకి రెట్టింపుబరువును మోయగలదు మామూలు కారులో ఎక్కువభాగం తమ బరువులో నగం బరువును మాత్రమే మోయగలవు

ఈ రోవర్ చంద్రగోళంమీద ఎట్లా దిగుతుంది అక్కడ ఎట్లా పనిచేసుంటదనేది ఆశ్చర్యం కల్గించేలా ఉంటుంది

ఈ కారును మడతకుర్చీలాగా మడిచి పెట్టవచ్చు అట్లా మడిచినప్పుడు 122 అంగుళాలు పొడివు ఆరడుగుల పెచెలుకు వెడల్పు ఉంటుంది అపోలో వ్యోమనౌకలో దీనినిపెట్టటానికి సామాన్యగదిలో 66×59.5×48.5 అంగుళాల ప్రదేశం చాలును

భూమిమీద వ్యోమనౌక ప్రయోగం మొదలు, చంద్రనేలమీదకి దిగేవరకు అన్ని రకాల కుదుపులకు కంపనాలకు శీతోష్ణ పరిస్థితులకు తట్టుకొని చెక్కుచెదరకుండా ఉంచగలదు చంద్ర ఉపరితలం మీద ఇటువంటి ప్రదేశంలోనైనా ఇది నడువగలదని అరిజోనా రాష్ట్రంలో రోవర్‌తో జరిపిన పరీక్షలో నిరూపణ అయింది చంద్ర ఉపరితలంమీద బరువు తేమ నేలవంటివి లేవు అల్యూమినమ్ గొట్టాలతో ఈ కారు నిర్మాణం తయారు చేశారు దీనికి తెల్లరంగు వేశారు దాని మీదపడే సూర్యకిరణాలను వెదజల్లేటట్టు చెయ్యాలని ఉద్దేశం

ఈ రోవర్ ముందుభాగంలో గొడుగు ఆకారంలో సోలార్ కణాలు ఉంటాయి రంగుల టెలివిజన్ ప్రసారాలకు ఇవి ఎంతో సాయంగా ఉపయోగపడతాయి రోవర్ చంద్రనిమీద ఆగి ఉన్నప్పుడు ఇవి ఉపయోగ పడతాయి టెలివిజన్ కెమెరాను భూతలకేంద్రం నుంచి రేడియో సంకేతాలద్వారా పనిచేయిస్తారు అంటే వ్యోమగాములు చంద్ర నేలమీద పనులు చేస్తున్నప్పుడే అక్కడ్నుంచి భూలోకానికి ప్రసారం చేయవచ్చు

చంద్రలోకంమీద గుర్రులు తక్కువ దిగంతాలు దాదాపు ఉంటాయి కనుక అక్కడ దారిలేనట్టుగా తేలికగా జరుగుతుంది రోవర్‌లోఉన్న చుక్కాని ఎరికరం ఇటా దారితప్పకుండా చూస్తుంది దీనికిఉన్న పెద్ద సమస్య అక్కడ నేల ఎగుడుదిగుడుల ఇది సామాన్యసమస్య కాదు వ్యోమగాములు ఈ కారులో జాగ్రత్తగా తిరిగవలసి ఉంటుంది ఎందుకంటే ఏదైనా దెబ్బతగిలి వారి చంద్ర లోక దుస్తులు చిరగటంవంటిది జరిగితే ప్రమాదమే

ఒకప్పుడు ఈ కారు నమూనాను యారుచేయటం దాదాపు మనషుల్ని ఎందునిమీద దింపటం అంత కిష్టమైన పని అని ఇంజనీర్లు భావించారు లంత రిక్ష ఇంజనీరు ఒకరు అన్నట్టు ఇది మానవుడి అడుగుకావచ్చు కాని యంత్రాలకు పెద్ద ముందడుగే"

పరీక్షల రద్దుపట్ల విధాన పరిషత్తు సభ్యుల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 21

నేడు విధాన పరిషత్తులో గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానంపై మూడవ రోజున జరిగినచర్చలలో పరీక్షలరద్దు బాంగ్లాదేశ్ శరణార్థుల సమస్య ప్రాధాన్యత వహించాయి

పరీక్షల రద్దును విమర్శిస్తూ శ్రీ వి వి రామచారి యోగ్యతా సిరయ పద్ధతి అనేది లేని విద్య ఉండదని అన్నారు ప్రస్తుత విద్యావిధానాన్ని సమూలంగా సంస్కరించి మారిన విధానాన్ని రూపొందించాలని ఆయన సూచించారు

పరీక్షలను రద్దు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియగానే విస్తుపోయానని అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ జె రమాపతిరావు అన్నారు ... నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం ఉపాధ్యాయులను సంప్రదించి ఉండవలసిందని ఆయన అన్నారు గ్రేడింగు విధానాన్ని అమలు జరుపుతున్న వ్యవస్థాపక విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులపై విద్యార్థులచేత చేసుకోబడుతున్నారని, ఉన్నత గ్రేడింగు కొనసాగించారని బెదిరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు

తెలంగాణా ప్రజాసమితికి చెందిన శ్రీమతి కనకరత్నమ్మ ప్రసంగిస్తూ సమ్మె కాలానికి ప్రభుత్వోద్యోగులకుపూ రివేతనాలను చెల్లించాలని కోరారు పరీక్షలను రద్దుచేసినందుకు ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు

నేడు చర్చను ప్రారంభించిన శ్రీ డి ఎస్ సుబ్రహ్మణ్యం, బంగ్లాదేశ్‌లో పర్యటించడంగాను సమితి సైన్యాల నియోగానికి పాకిస్తాన్ ప్రభుత్వంపై మనదేశం ఇతర దేశాలను ఒత్తిడి తేవాలని సూచించారు

ప్రజాశాంతి లక్ష్యాలసాధనలో పరిపాలకుల అసమర్థతవల్ల ప్రభుత్వం విఫలమవుతున్నదని శ్రీ రమాపతిరెడ్డి తమ వసంగంలో అన్నారు ఎన్ జి ఓ ల సమ్మెను ప్రసావిస్తూ ప్రభుత్వానికి దాని ఉద్యోగులకూగల సంబంధాలను పరిశీలించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని ఆయన సూచించారు

బంగ్లాదేశ్‌తో భారతదేశానికి ఉన్న సరిహద్దులను మూసివెయ్యాలని, శరణార్థులకు సైనిక శిక్షణగరిపి ఆయుధాలిచ్చి బంగ్లాదేశ్ విముక్తిపోరాటానికి వారిని పంపాలని శ్రీ వి వి రామచారి సూచించారు. పాకిస్తాన్‌తో యుద్ధంవచ్చినారే బాంగ్లాదేశ్‌నుగుర్తించాలని ఆయన సూచించారు

హైదరాబాదుజిల్లాకూడా పనుకబడిన ప్రాంతమేనని దీని అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధవహించాలని అధికార కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె, ప్రభాకరరెడ్డి అన్నారు.

పంచాయతీ రాజ్ వ్యవస్థ కింద్ర పని చేసున్న అధ్యాపకుల గతి అధ్వాన్నంగా ఉన్నదని అందువల్ల 'విద్యసు' అవ్యవస్థ నుండి వేరుచేసి కొఠారి కమిషన్ సూచించినట్లు చట్టబద్ధమైన బోర్డులకు అప్పగించాలని శ్రీ సింగరాజు రామకృష్ణయ్య సూచించారు

టాక్సీ డ్రైవర్ హత్య

(1వ పేజీ తరువాయి)

డాక్టీ ఉన్నటు టాక్సీస్టన్నీరక్షనిక్షమై ఉన్నట్లు పోలీసులు చెప్పారు,

వెంటనే పోలీసులు దర్యాప్తు ప్రారంభించి రెండు పోలీసులుకుక్కలతో కలుపు చేశారు

ఈలోపు ఈవార్త నగరమంతా ప్రాకి టాక్సీ: ఆటోరిక్షాలన్నీ రోడ్లనుండి మాయమైనవి

బాహనాలన్నీ సికిందరాబాదు వరేడు గొండుకుబేరాయిహత్యజరిగినస్థలంనుండి నయ్యిద్‌భాతశాలవాని దాన్ని వరేడు గొండునుండి దానిని ఈరేగించుగాఉస్మానియా ఆసుపత్రికి తీసుకొనివెళారు అక్కడ శవపరీక్షచేసారు శవపరీక్షానంతరం శవాన్ని మళ్లీ ఊరేగించుగా ఇంటికి, ఇంటినుండి స్మశానానికితీసుకొని వెళారు

గ్రేటర్ హైదరాబాద్ మోటారుటాక్సీ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ జాజా నసీరుద్దీన్, శ్రీ పి మాజీశ్వరావు, ఆటో రిక్షా యూనియన్ కార్యదర్శి శ్రీ నూరుద్దీన్ ఆటోరిక్షా డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి నాగేశ్వరరావు ఈ సంఘటనను ఖండిస్తూ ప్రకటనలు చేశారు

హైదరాబాదు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఓ భాస్కరరెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించారు అల్వాల్ పోలీసు స్టేషనుకు చెందిన సబ్ ఇనస్పెక్టర్ శ్రీ శ్రీనివాసరావు సహకారంతో సర్కిల్ ఇనస్పెక్టరు శ్రీ ఏ. నరసింహారెడ్డి దర్యాప్తు జరుపుతున్నారు

నగర నక్సలైట్ల కుట్ర కేసు విచారణ ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 21

నగర కుట్రకేసు అనే పేరుతో వ్యవహరిస్తున్న నక్సలైటు కేసులో నిందితులైన శ్రీ కొనెల్యరావు మరి ఐదుగురిపై గల అభియోగాల విచారణపై అదనపు సెషన్సుజడ్జి-చీఫ్ సిటీ మెట్రోపాలిటన్ శ్రీ వి, రామచంద్రరాజు కోర్టులో ప్రారంభమైనది

గత సంవత్సరం ఆగస్టు 29వ తేదీ అర్ధరాత్రి పోలీసులు నగరంలో ఒక ఇంటిపై దాడిచేసినప్పుడు ఆ ఇంటిలో శ్రీ కొనెల్యరావు మరి ఐదుగురు శ్రీ సామ్యుయెల్, శ్రీ వెంకటేశ్వరరావు కుమార్, వెంకట సుబ్బయ్య, ఇప్పుడు పరారీలో ఉన్న మరొక నిందితుడు శ్రీ మల్లికార్జునశర్మ- కలసి కూర్చొని మార్క్సిస్టు లెనినిస్టు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల ప్రచారం ఆశయాల సాధన కోసం నగరంలో హత్యలు, బెదిరింపు సాగించడం ఎత్తుకం చేసుకుంటున్నారని ప్రాసిక్యూషన్‌వాది కథనం

నాయుద పోరాటం సాగినూ భూస్వాములను, పెట్టుబడి దార్లను హతమార్చాలని, పలోదించేసాహిత్యం పంచుకున్నగదిలో పోలీసులకు లభించినదనీ అప్పుడు జరిగిన దాడిలోనూ ఆ తరువాత వివిధ స్థలాలలో జరిగిన దాడులలోనూ పోలీసులకు లభించిన సాక్ష్యాధారాలనుబట్టచూసే ముఖ్యమైన నక్సలైటు నాయకులు పెక్కుమందితో వీరికి సంబంధాలు ఉన్నట్టు రుజువవుతున్నదని ప్రాసిక్యూషన్ వాదం

నేడు ముగ్గురు ప్రాసిక్యూషన్ సాక్షులు క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. ఈ దాడులు సాగించినట్లు చెబుతున్న పోలీసు ఇనస్పెక్టరు కూడా వీరిలో ఒకరు

విప్లవ సిద్ధాంతాల ప్రచారానికి ఆవరణకు నక్సలైట్లు అవలంబించే పద్ధతులను గురించి సి ఐ.డి స్పెషల్ బ్రాంచి ఇనస్పెక్టర్ ఒకరు తమ సాక్ష్యంలో వివరించారు

శ్రీ సత్తార్ చంద్రశేఖర్, శ్రీ ఎలి నూర్యల సహాయంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వి సీతాపతి ప్రాసిక్యూషన్ పక్షాన వాదించారు.

బావికూలి ఇద్దరిమృతి, ముగ్గురికి గాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, జూలై 21

హుజూరాబాద్ తాలూకా, నర్సింగాపురం గ్రామంలో గత శనివారంనాడు బావి త్రవ్వుతుండగా పై కప్పుకూలి ఇద్దరు వృతిచెందారు ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి ప్రమాదంజరగగానే అద్భుతనే ఉన్నవారు బావిలోని మట్టిని తీసి మనుష్యులను బయటికితీశారు వారిని హుజూరాబాద్ ఆస్పత్రిలో చేర్చారు

హుజూరాబాద్ పోలీసు ఇనస్పెక్టర్ శ్రీ వి. ఎస్. రత్నం సంఘటనా చేపట్టారు

ముఖ్యమంత్రి నిరాకరణ

(1వ పేజీ తరువాయి)

సామాజికంగా అనేక మార్పులు వచ్చాయని, పరిపాలనా పద్ధతులలో కూడా ఇలాటి మార్పులు జరగాలని ఆయన అన్నారు కేరళ శాసనసభ్యులు ప్రభుత్వాలు కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు ఎప్పటికి ఇదివరకే స్వస్తి చెప్పాయని ఆయన అన్నారు

ఒక అధికారి తనకింది ఉద్యోగులలో ఒకరికి ప్రమోషన్ ఇప్పించాలను కున్నప్పుడా కింది ఉద్యోగికి సీనియరుగాఉన్నవారి కాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో చెడుగారాయడం తరచుజరుగుతున్నదనే పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు శ్రీ జి రాజారామ్ అన్నారు అందువల్ల ఈ పద్ధతిని అంతంచెయ్యాలని ఆయన అన్నారు

ప్రమోషనకోసం ఆయా ఉద్యోగుల నిర్దిష్టకాలంలో చేసిన పనిగురించి వరకు లిసారని ముఖ్యమంత్రి అన్నారు

ఈకాలంలోకాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో తరచుగా ఇద్దరు, ముగ్గురు అధికారులు తమ అభిప్రాయాలు ప్రాసారని వీరిలో ఎవరైనా తప్పైన రిపోర్టులు గనుక రాసిన పక్షంలో దానిని "సెల్ఫ్ మెంటల్" ఇవ్వాలని ఆ అధికారిని ఆదేశిస్తారని ముఖ్యమంత్రి వివరించారు

పై అధికారి చేసిన రిమార్కులను కింది ఉద్యోగులకు కొన్నివేలల తరువాత పంపుతున్నారని ఇందుకంతటికీ నత్యుడు శ్రీ జాలాల గోపాలకృష్ణయ్య అన్నారు సమయానికి అనడు సరైన సంతాయిషీ ఇవ్వలేదనిచెప్పారు అదంతా పెద్ద పొరపాటుగా తయారవుతుందని ఆయన పేర్కొన్నారు క్రింది ఉద్యోగులకు వ్యతిరేకంగాచేసిన రిమార్కులను వారికి కొద్దిరోజులలోనే అందజేసేందుకు కాల పరిమితి విధించాలని ఆయన సూచించారు

ఉద్యోగులకు వ్యతిరేకంగా చేసిన రిమార్కులను సాధ్యమైనంత తొందరోనే వారికి అందజేస్తున్నారని దానికి కాల పరిమితి విధించడం సాధ్యంకాదని ముఖ్యమంత్రి అన్నారు

మంచి పరిపాలనా వ్యవస్థలో నిర్ణీత కాలంలో ప్రతి ఉద్యోగి పనిని అంచనా వేయడం సర్వసాధారణ తమ్యూనిసు నత్యుడు శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు అన్నారుఅయితేలేదంలో,పనితపరిపాలనా విధానంలో ఇలాటి అధికారాలను కొన్ని సారు దుర్వినియోగం చేసినారనీ ఆయన పేర్కొన్నారు కాన్ఫిడెన్షియల్ రిపోర్టుల వద్దతికి స్వస్తిచెప్పి కేవలం ఉద్యోగుల పనిని అంచనావేసే రిపోర్టులను తయారు చేసే బాగుంటుందని ఆయన అన్నారు

కాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో అయా ఉద్యోగులకు అనుకూలంగా లేని రిమార్కులను శిక్షగా అపార్థం చేసుకోరాదని ముఖ్యమంత్రి అన్నారు క్రింది ఉద్యోగుల కోసం నిబంధనలలో అనేక రక్షణలు ఇదివరకే ఉన్నాయని ఆయన తెలిపారు

పంచాయతీరాజ్ శాఖలో పంచాయతీ సమితుల అధ్యక్షులవంటి అధికారేతరులు కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు రాసేందుకు అధికారం కలిగి ఉన్నారని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పగడ కోటయ్య అన్నారు ఇది పంచాయితీయం కాదని తవల కలెక్టర్లే కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు రాయాలని ఆయన అన్నారు,

సమితి అధ్యక్షుల అధికారాలను గురించి సమీక్షించినపుడు ఈ విషయం కర్పకు వచ్చినదని ముఖ్యమంత్రి చెప్పారు అధికారేతరులైన సమితి అధ్యక్షుల అధికారాలో బాగా పని చేయించే స్థితిలో ఉంటారు కాబట్టి వారికి కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు రాసే అధికారాన్ని కొనసాగించాలని భావించినట్లు ఆయన తెలియజేసారు. "అధికారేతరులు అధికారుల గురించి చాలా ఉదారం భావంతో రాసారని నేను అనుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

ఉస్మాన్‌సాగర్ ప్రయాణికుల ఇబ్బంది

ఆర్యా,

హైదరాబాద్‌కు 15 కిలో మీటర్ల దూరంలో ప్రసిద్ధిచెందిన విహార స్థలములో ఉస్మాన్‌సాగర్ ఒకటి ఇచ్చటకు దూర ప్రాంతాలనుండి విహార యాత్రకై సెలవు దినములలో ఇచ్చటకు వస్తుంటారు వీరికి సరియైన సమయాలకు బస్సులు దొరకక చాల ఇబ్బందులకు గురిఅవుతున్నారు ఎపాది ఎక్కువ బస్సు రవాణాండి అధికారము, సెలవు దినములలో లోకల్ బస్సులు నడుపుతున్నారు ఇటి బస్సులు కూడా కిక్కిరిసి పోయిన ప్రయాణికులతో వెళ్ళుతూ ఉంటాయి ఉస్మాన్‌సాగర్ నుండి రెసిడెన్సి వెళ్ళే బస్సులలో ఒక బస్సుకూడ సార్వంగి నెజీపడ అపక అటి వెళ్ళి పోతాయి

ఆర్ టి సి అధికారులు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ఎక్కువ బస్సులను నడుపుతూ సార్వంగి నెజీపడని ప్రతి బస్సు ఆపగలరని కోరుతున్నాము

ఎ. సురేష్‌బాబు

జి సత్యనారాయణ

సి నర్సింహ్మచారి

తదితరులు

సార్వంగి

* * *

బొల్లంపల్లి గ్రామస్థుల విజ్ఞప్తి

ఆర్యా:

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకాలోని బొల్లంపల్లి గ్రామంలో ప్రస్తుతం ఉన్న పాఠశాలలో ఐదవ తరగతి వరకు మాత్రమే ఉన్నది ఐదవ తరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులు ఇతర గ్రామాలకువెళ్ళి పైతరగతి చదువుకునే ఆర్థిక స్తోమతలేక చదువుకు స్వస్తి చెప్పవలసి వస్తున్నది. పై తరగతులు ఉన్న పాఠశాల 4 మైళ్ళ దూరంలో ఉన్నది బాలబాలికలు అంతదూరం వెళ్ళడానికి ఇబ్బందిగా ఉంటుంది ఈ గ్రామం పరిసరాలలోని పరిచిన్న గ్రామాలకు చెందిన బాలబాలికలు కూడా ఈ పా

ఈ నెల 26 నుండి మాణికేశ్వరి మాతాజీ ధ్యాన దీక్ష

మాడుకగిరి (గుల్బర్గా) జూలై 21

మైసూర్ రాష్ట్రానికి చెందిన గుల్బర్గా జిల్లా లోని మాడుకగిరి ఆశ్రమంలోని పూజ్య మహాయాగిని మాణికేశ్వరి మాతాజీ పవిత్ర సంప్రదాయం మాదిరిగానే ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు ధ్యాన దీక్ష స్వీకరించి 5201 రోజుల తర్వాత మరల 18-2-1972 న దీక్ష పరిసమాప్తి. ఈ మధ్యకాలంలో మాతాజీ దర్శనం లభించక పోయినప్పటికీ ఈ నెల 26వ తేదీలో గానీ దర్శనం పొందికి త్వరపడవలసి యుండగా పోయినట్లుగా శ్రీ మాణికేశ్వరి ట్రస్టు కార్యదర్శి శ్రీ పన్నవ్వగారి తెలియ జేశారు.

గిడుగూరు పట్టణ వస్త్ర వ్యాపారులసంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

గిడుగూరు, జూలై 21

గిడుగూరు పట్టణ వస్త్ర వ్యాపారుల సంఘానికి ఇటీవల జరిగిన ఎన్నికలలో ఈ క్రింది వారు కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు:

అధ్యక్షుడు కొప్పు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శ్రీ పొట్టి రమణయ్య, కార్యదర్శి శ్రీ శేగు వెంకటగురవయ్య, సంయుక్త కార్యదర్శి గర్రి వేంకటేశ్వర్లు, కోశాధికారి గుండం వెంకటసుబ్బయ్య.

సభ్యులు శ్రీయుతులు ఆత్మకూరు దిన్న రాజకోట ఎమ్ రామయ్య, దాసరి వెంకయ్య, కోవ్వూరు రామయోగీశ్వరరావు.

నూతన కార్యవర్గం బంగ్లాదేశ నిధికి 50/- రూపాయలు విరాళంగా సమర్పించారు.

కోడంగల్ ఆలయంలో వచ్చేనెల 7వ తేదీన లక్షతులసి అర్చన

కోడంగల్ జూలై 21

మహబూబ్‌నగర్ జిల్లా కోడంగల్‌లోని బాలాజీనగర్‌లో శ్రీ పద్మావతీ వేంకటేశ్వరస్వామివారికి వచ్చేనెల 7వ తేదీన లక్షతులసి అర్చనామహోత్సవము వైభవోపేతంగా జరుపబడుతుందని స్థానికి టిక్ బృందం వారు శ్రీ కె శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశమై నిర్ణయించారు.

అర్చన చేయించుకోగోరు భక్తులు తమ గోత్రనామములతో రెండు రూపాయల దేవస్థానం పేర పోస్టుద్వారాగానీ, స్వయముగాగానీ అందచేయవలసినదిగా బృందం సందానక కర్త శ్రీ నందారం సుదర్శన్ వర్గీకులు ప్రకటనలో తెలియ జేసారు.

చైనా సందర్శనకు సాలో సంసిద్ధత

టోక్యో, జూలై 21 (రాయిటర్)

గత కొంతకాలంగా నమస్యలు పరిష్కారమైతే చైనాను దౌత్య స్థాయిలో గుర్తించ ఉంతోపాటు ఉభయదేశాలమధ్య మామూలు సంబంధాలు నెలకొల్పు నిమిత్తం పెకింగ్ సందర్శించడానికి తాను సిద్ధంగా ఉన్నానని జపాన్ ప్రధాని ఇసాకు సాటో నేడు చెప్పారు.

చైనాను దౌత్యస్థాయిలో గుర్తించే ఉద్దేశ్యంతోనే నిక్సన్ చైనా సందర్శించాలని నిర్ణయించినట్లు తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

చైనాను దౌత్యస్థాయిలో గుర్తించడంతోనూ ఆదేశంతోమామూలు సంబంధాలు నెలకొల్పుకునేందుకు చర్చలు జరపడానికి మీరు పేకింగ్ సందర్శించాలనుకుంటున్నారా? అని విశ్లేషించిగా అవునని సాటో సమాధానమిచ్చారు.

చికాగో:

చైనా సందర్శించాలని తాను గ్రహించిన నిర్ణయం మాస్కో సందర్శనకు కూడా దారి తీయవచ్చునని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ భావిస్తున్నట్టు చికాగో-సన్‌టైమ్స్ పత్రిక ప్రకటించింది.

అధికారుల నుండి ఈ సమాచారం అందినట్లు ఈ పత్రిక తెలిపింది.

అణ్వస్త్రాల పరిమితికి సంబంధించిన ఒప్పందం కుదుర్చుకునే నిమిత్తం నిక్సన్ రష్యా సందర్శించవచ్చునని అధికార వర్గాలు చెప్పినట్లు చికాగో సన్‌టైమ్స్ వివరించింది. ఈ ఒప్పందానికి సంబంధించి ప్రస్తుతం హెల్సింకీలో చర్చలు జరుగుతున్నాయి.

చైనా వెళ్ళే ముందే నిక్సన్ రష్యా సందర్శించవచ్చునని ఈ వర్గాలు తెలిపాయి.

వాషింగ్టన్ (రాయిటర్): నిక్సన్ చైనా పర్యటన ఉద్దేశ్యం గురించి అమెరికా విదేశాంగమంత్రి విలియంరోజర్స్ సోవియట్ రాయబారి డోబ్రినిన్‌కు వివరించారు.

చైనా సందర్శనకు నిక్సన్ నిశ్చయం గైకొన్న అనంతరం ఈ రెండు దేశాల ఉన్నతాధికారులు అధికారికంగా కలుసుకోవడం ఇదే మొదటిసారి.

జంట నగరాల సాంస్కృతిక సంఘం మహిళా విభాగం

హైదరాబాద్, జూలై 21

జంట నగరాల సాంస్కృతిక సంఘం మహిళా విభాగం శ్రీ కాటం యాదయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంతో ప్రారంభమైంది. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మదు అలీ సిద్దికి, కోశాధికారి శ్రీ అజమ్ మహమ్మదీలు ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు.

మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎన్నికైన కుమారి ఎన్. ఉషామంజరి శ్రీ కాటం యాదయ్యను పుష్పమాలాలంకృతులుగా చేశారు.

క్రింది వారు మహిళావిభాగం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

కుమారి ఉషామంజరి (అధ్యక్షురాలు) శ్రీమతి రజియా బేగమ్ (ఉపాధ్యక్షురాలు) కుమారి రూప్సీ షాహిలీ (ప్రధాన కార్యదర్శి) కుమారి విద్యాదేవి (ఆర్గనైజింగ్ కార్యదర్శి) కుమారి సుజాత (సహాయ కార్యదర్శి) కుమారి పేరీ నసీమ్ (సంయుక్త కార్యదర్శి) కుమారి కల్యాణి (కోశాధికారులు)

పశువుల మారెమ్మ జాతరలో జంతుబలి నిరోధానికై విజ్ఞప్తి

గుంటూరు, జూలై 21

పశువుల మారెమ్మ జాతరలలో పందుల బలి ఆచారాన్ని నిరోధించడానికి చర్యలు గ్రహించాలని తీరంధ్ర సంఘం కార్యదర్శి శ్రీ సీతారామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

విశాఖపట్నం జిల్లా మాడుగుల నర్సీపట్నాలలో అన్నీ గ్రామాలకు చోడవరం తాలూకాలోని పెద్ద గ్రామాలకు ఆగస్టు, సెప్టెంబరు నెలలో లక్ష్మీపురం రోజున జరుపబడు పశువుల మారెమ్మ జాతరలో సూదిగా చెక్కిన కొయ్యకు పంది పిల్లను గుచ్చి నోటివెంట వచ్చు వరకు లాగి కొరత తీయుదురు. చావలేక అది గిలగిల గింజుకుంటుంటే దాని శరీరంపై పసుపు కలిపిన నీళ్లుపోసి అందుండి కారుతున్న నీటిని పాత్రలో పట్టింపు కొని మరికొంత నీరు అందు కలిపి పశువులపై జల్లదరు అట్లాగున జేసే మారెమ్మ దేవి అనుగ్రహం పశువులకు వ్యాధి సోకనీయకుండా కాపాడగలదని అచ్చటి ప్రజల నమ్మకం. వారికి అందు బాటులో పశువుల అనుమతి లేకపోవడం ఒకే పెద్ద లోపం. అనకాపల్లి తాలూకాలోని అనేక గ్రామాలలో కూడా నలెమ్మపేరుతో జరుపబడే జాతరలో యీ దురాచారం అమలులో యున్నది. మానవసంబంధితకే కళంకదాయకమైన యీ దారుణ హింసాకాండను నిలుపుదల చేయవలసిని అధికారులకు ముందుగా దరఖాస్తులు పంపుకున్నప్పటికీ వారి విషయాలకేమాత్రం ప్రాముఖ్యత యివ్వలేదని తెలుపుటకు మిగుల చింతలచున్నాను. గత సంవత్సరం మన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిగారు దెలిగాం సంఘటన వలన యీ కొరత తీయుటనే క్రూరవర్తనని అనకాపల్లిలో అధికారులు నిలుపుదల చేయించారు. మిగతాగ్రామాలలో ఎటి చర్య గైకొన నందుకు భీతత్వాకరమైన యీ హింసాకాండ యథాప్రకారం కొనసాగి పోయింది.

గత సంవత్సరం డిసెంబరు నుండి అమలులోనికి వచ్చిన ఆంధ్ర పశుబలి నిషేధ సవరణ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు పర్చి ఈ భయంకర హింసాకాండ ఏ గ్రామంలోను జరుగకుండా యుండుటకు అధికారులు ముందుగా తగు సముచిత చర్యలు గైకొనాలని యిటీవల మన రాష్ట్ర గవర్నర్ గారు కలెక్టర సమావేశంలో పేర్కొన్నట్లు చట్టవిరుద్ధంగా వ్యవహరించు వారిపై విధిగా కేసులు పెట్టాలని. కానట్లయితే పశువధ తీవ్ర బహుళ్యంలో ప్రజలలోనుండి యుండుటకుగాను అధికారులచే తగుదిశలో పాటు పడాలని వేడుచున్నాను. యిందును గూర్చి కోరు పట్నం జిల్లా కలెక్టరు గారికి పోలీసు సూపరింటెండెంట్ వారికి లేఖలు వ్రాయవలసినదిగా సదస్కరణ లాప్రధానకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ముజీబ్ ప్రాణాలు కాపాడాలని ప్రపంచ ప్రజలకు విజ్ఞప్తి

ముజీబ్‌నగర్, జూలై 21 (యు ఎస్ ఐ)

షేక్ ముజిబుర్ రహమాన్‌పై పాకిస్తాన్ సైనికమూక జరుపనున్న "హేయాస్పదమైన" విచారణను నిరోధించాలని అయన ప్రాణాలను కాపాడాలని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి ఖందకర్ ముస్తాక్ అహ్మద్ ప్రపంచ ప్రజలకు సమితి ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేసారు.

బంగ్లా ప్రజల ప్రియతమ నాయకుడు విచారణ నేయడమే ఈ విచారణ వెనుకగల ప్రధాన లక్ష్యమని అయన అన్నారు.

ఇది బంగ్లా ప్రజల పోరాట పోరాటాన్ని అణచివేసేందుకు పాక్ పాలకులు సాగిస్తున్న మరో యత్నమని అయన పేర్కొన్నారు.

ముజిబుర్ రహమాన్‌ను బహిరంగంగా ఉరితీయడం దేనికు కృషి చేయాలని అయన ప్రపంచ ప్రజలను అర్థించారు.

జమ్మికుంట ఆదర్శ కళాశాలవిద్యార్థి సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, జూలై 21

హుజూరాబాద్ తాలూకా జమ్మికుంట ఆదర్శకళాశాల విద్యార్థినంఘం ఎన్నికలు ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగాయి. ఈ క్రింది వారు కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: కె మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు: పి వాసుదేవరెడ్డి, ప్రధాన కార్యదర్శి: ఎమ్ శ్రీరాములు, సహాయ కార్యదర్శులు: కె రాజేశ్వరరావు, ఎ శ్రీనివాసరావు, పి జయనరసింహారెడ్డి, కార్యదర్శి: ఈ వికాస్ సాంస్కృతిక కార్యదర్శి: మహ్మద్ మజీద్, తామర్స్ కార్యదర్శి: కె కె సంకటరెడ్డి.

ఉద్యోగుల స్థితి బాగుపడనిదే గ్రంథాలయాలప్రగతిఅసాధ్యం

(ఆంధ్రభూమి విలేకరి)

అనంతపురం, జూలై 21

గ్రంథాలయ ఉద్యమ మెంత పవిత్రమైనదో ఉద్యోగుల సంక్షేమ మంత ప్రధానమైనదని రాష్ట్ర కళా గ్రంథాలయ సంస్థలో ఉద్యోగుల సంఘమునకు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఎ గోపీనాథ్‌గారిని అభినందిస్తూ వారికి పంపిన సందేశంలో శ్రీ యం. యల్ నరసింహం అన్నారు.

కళా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఏర్పాటుచేసిన అభినందన సభకు సంస్థ చైర్మన్ శ్రీయుతులు యం యల్. నరసింహం అధ్యక్షత వహించారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటయిన గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘమునకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ ఎ గోపీనాథ్‌ను అభినందిస్తూ శ్రీ ఎ గోపీనాథ్ తనకు దాదాపుగా తెలుసునని, ఉపాధ్యాయుడుగా, వక్తగా, సంఘటకుడుగా, గ్రంథాలయ నిర్వాహకుడుగా మన జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులు గడించినారని, జిల్లా ఉత్సాహవంతుడు, అనుభవము కలవాడు, రాష్ట్రస్థాయి అధ్యక్షులుగా ఎన్నికకావడము మనందరికి సంతోషకరమైన విషయమే గాక రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకే గర్వకారణమని అన్నారు. ఆంధ్ర రాష్ట్రము భారత గ్రంథాలయ భూమియని పేరు బడినదనియు, సర్వవిధముగా ఉన్నతి మధ్యలాను రాష్ట్రమున గ్రంథాలయ శాసనము అమలులోనికి వచ్చినా సర్వవిధముగా గ్రంథాలయాల డైరెక్టరేటు ఏర్పాటయినా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులస్థితిగతులు బాగుపడకపోవడము మిగుల శోచనీయమనీ, గ్రంథాలయ ఉద్యమ మెంత పవిత్రమైనదో ఉద్యోగులనంక్షేమ మంతప్రధానమైనదనీ ఉద్యమముపై తగినంత ప్రధాన్యము, ప్రబోధము జరుగుచున్నను, ఉద్యోగుల సంక్షేమమునకై తగిన ప్రోత్సాహము కృషి జరగడము లేదనీ, అనంతపురము జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేయుచూ జిల్లా గ్రంథాలయసంస్థ రేమ్లన్ శ్రీ యం. యల్ నరసింహం అన్నారు

కళా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు ఏర్పాటుచేసిన అభినందన సభకు సంస్థ చైర్మన్ శ్రీయుతులు యం యల్. నరసింహం అధ్యక్షత వహించారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటయిన గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘమునకు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ ఎ గోపీనాథ్ గారికి సామర్థ్యములను ప్రశంసించారు. రాష్ట్ర స్థాయిలో గ్రంథాలయోద్యోగుల సంక్షేమమునకు పాటుపడుటలో సోదర ఉద్యోగులందరూ సహకార ప్రోత్సాహము లివ్వగలరని చెప్పారు. మన హక్కులు లెంత ప్రధానమైనవో మన బాధ్యత లంత పవిత్రమైనవాని మన బాధ్యత లంత పవిత్రమైన వన్నారు. గ్రంథాలయ నిర్వాహకులుగా పాఠకుల అభిరుచుల కనుగుణ్యంగా వారికి విజ్ఞాన, వినోద, విజ్ఞానములను కల్పించుటలో ఆ పనులలో సేవా ధర్మమును విడనాడరాదని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ గోపీనాథ్ గుణగణములను ప్రశంసిస్తూ వారు రాష్ట్రస్థాయి అధ్యక్షులుగా ఎన్నికయినందులకు అభినందిస్తూ శ్రీయుతులు వి నారాయణమ్మ, వి నారాయణ రెడ్డి, ఎ. లక్ష్మీనారాయణ, వై బాలస్వామి రెడ్డి మున్నగు గ్రంథాలయాధికారులు మాట్లాడారు.

పైవారల అభినందనలకు ప్రత్యుత్తరమిస్తూ ఉన్నతవిధిరీతిలో అభినందించి వారిని సంతోషించినందులకు కృతజ్ఞత తెలియజేసారు శ్రీ ఎ గోపీనాథ్. ఉద్యమము-ఉద్యోగుల సంక్షేమము ఈరెండింటికీ సమాన స్థాయి ప్రతిపత్తి ఉండాలనియు, ఇందులో ఏ ఒక్కటి బలహీనమైనను ఏ ఒక్కటికి నిరాదరణ జరిగినను గ్రంథాలయ ఉద్యమ లక్ష్యము నెరవేరజాలదన్నారు. ఉద్యమ వ్యాప్తి ఉద్యోగుల సంక్షేమము పరస్పరమై తోడ్పడుతూను, పరస్పరం గౌరవించుకొనేవిధంగా ఉండాలన్నారు. "ఉద్యమ వ్యాప్తి" ఉద్యోగుల సంక్షేమముపైనే ఆధారపడియున్న విషయమును ప్రభుత్వము గమనించి ప్రోత్సహించగలదని విశ్వసిస్తున్నానని చెప్పారు.

కాదాపు రెండు దశాబ్దములు పైబడినను జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల స్థితిగతులు బాగుపడకపోవడము మిగుల బాధాకరంగా యున్నదన్నారు. అయితేవారి బాగోగులకు సర్వవిధముగా పాఠకులకు సర్వవిధముగా సేవ చేసూ వారి సానుభూతిని పొందుట తమ కనీస కర్తవ్యముగా గ్రంథాలయోద్యోగి గ్రహించాలని, ప్రతి గ్రంథాలయోద్యోగి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయిలో గ్రంథాలయోద్యోగుల సంక్షేమమునకు తన పై ఉంచిన రాష్ట్ర ఉద్యోగుల విశ్వాసమును అక్షరమతడనే గుర్తించి పాటుపడుదుననియు అందులకు సర్వుల సహాయ సహకారము లివ్వవలసినదిగా అర్థించారు.

శ్రీ యస్ రామయ్య వందన సమర్పణతో సభ జయప్రదముగా ముగిసినది.

'సింహళ తిరుగుబాటుతో విదేశీ ప్రమేయం లేదు'

పర్యాప్తులో వెల్డైట్టు సిరిమావో ప్రకటన

కొలంబో, జూలై 21 (యు. ఎస్. ఐ)

సింహళంలో ఇటీవల వచ్చిన తిరుగుబాటుకు విదేశీ ప్రమేయం ఉన్నట్టు దాఖలా ఏమీ దొరకలేదని ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే విన్న పార్లమెంటులో ప్రకటించారు.

ఆ తిరుగుబాటులో మృతుల సంఖ్య 1200కు మించలేదు. 85 మంది పోలీసు ఉద్యోగుల 50 మంది సైనికులు కూడా అమరులయినవారిలో ఉన్నారు. మొత్తం 14 వేలమంది నిర్బంధంలో ఉన్నారు. వారిలో 1500 మంది విడుదలకు సిఫారసు చేసారని ఆమె వివరించారు.

1964-65లోనే ఆ ఉద్యమం పొరబడ్డదనీ పోలీసులు ఎప్పటికప్పుడు పరిస్థితులు తెలుపుతూనే ఉన్నారనీ, నక్సలైట్లలో చర్య గైకొనకుండే అనేక అరెస్టులు జరిపారనీ ఆమె వివరించింది. గతిలేనివారిని మరల పట్టి బండారునాయకే అన్నారు.

చైనా సందర్శనకు కెన్నడీ సంకల్పం

లండన్, జూలై 21 (యు.ఎస్.ఐ)

వచ్చే నెల పెకింగ్ సందర్శించాలని ఎడ్వర్డ్ కెన్నడీ సంకల్పించారనీ విసా మంజూరు జేయవలసినదిగా చైనా ప్రధాని చౌఎన్‌లైని కోరారనీ ఇక్కడ కెన్నడీ కార్యాలయంవారు ప్రకటించారు.

చైనా సందర్శించడానికి తాను కూడా సంకల్పించారనీ, అనుమతికోసం వుల్ జెర్నీదను కూడా అర్థించారనీ తెలిసినది.

నేటి సాయంత్రం నిరంకారీ మండల్‌లో మహేందర్‌జీ ప్రసంగం

హైదరాబాద్, జూలై 21

ఢిల్లీలోని సంత్ నిరంకారీ మండల్‌కు చెందిన బాబా మహేందర్‌జీ నేడు నగరానికి వచ్చారు. రేపు సాయం తం 5 నుండి 7 గంటలవరకూ నగర సంత్ నిరంకారీ మండల్ ఆధ్వర్యంలో ఆజామ్ రోడ్డులోని త్రి ఏసెస్ ఆవరణలోని మండల్ కార్యాలయంలో బాబా మహేందర్‌జీ ఉపన్యాసం జరుగుతుంది.

బ్యాంకులో డబ్బు దాచుకొంటే బహువిధాల లాభాలున్నాయి

1. సేవింగ్సు ఖాతా మీద వడ్డీ 4½% P.A.
2. మత ధర్మ సంస్థల డిపాజిట్లకు, దేవాలయ డిపాజిట్లకు, సేవింగ్సు అకౌంట్లమీదనూ, మామూలు రేటుకన్న ½% ఎక్కువ వడ్డీ ఇవ్వబడును.
3. డిపాజిట్లమీద వచ్చే వడ్డీ రు. 3,000ల వరకు ఆదాయపు పన్నులేదు.
4. బ్యాంకులో ఉంచుకొన్న డిపాజిట్లమీద రు. 1,50,000ల వరకు ఆస్తి పన్నులేదు.

ఇతర వివరాలు మీకు సమీపంలో ఉండే మా బ్రాంచి ఏజెంటును అడిగి తెలుసుకోండి.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: సుల్తాన్ బజార్, హైదరాబాదు
ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక బ్రాంచీలుగల బ్యాంకు

కె. గోపాలరావు, ఛైర్మన్
యం.వి. సుబ్బారావు, జనరల్ మేనేజరు



హిందూస్థాన్

టిప్పర్‌లు, ట్రక్కులు లాభదాయకమైన కొత్త వనరులతో!

త్వరగా పనిముగించవచ్చు- దీర్ఘకాలం మనగలిగేటట్టు తయారీ కచ్చా రోడ్లమీద, మెట్టవల్లాలుగల స్థలాలలోను పనికి దీటైనది.

ఇతర ప్రత్యేకతలు:
- దాని పెద్దబాడీ 6 ఘ. గజాలు (4.5 ఘ.మీ.) పట్టగలదు.
- 10-12 టన్నుల కెపాసిటీకలిగిన రెండు రాడ్ల టిప్పింగ్ గేర్.
- ఫ్లైవ్ స్పీడెడ్ గ్రేడ్.
- రియర్ స్ప్రింగ్ హాంగర్‌తో జతపరచబడిన పిస్టోల్ బ్రాకెట్లతో ప్రత్యేకంగా రూపొందించబడిన టిప్పర్ రేపిక్.
- హెచ్.పి.క్యూ.టి 13 బి.హెచ్.పి. కలిగిన కిక్.
- బహు రిజిడైన ఫ్రంట్, రియర్ స్ప్రింగ్లు.



అదనపు గట్టితనం • అదనపు రక్షణ • అదనపు మనుగడ • అదనపు శక్తి



పనరులు:
- మొదటి ఖర్చు చాలా తక్కువ.
- మెయింటెనెన్సు తక్కువ ఖర్చు
- డీజెల్‌తోగాని, పెట్రోల్‌తోగాని నడుపుకోడానికి వస్తాయి.
- ఫ్రంట్ పార్ట్ కంట్రోల్ రేడియేటర్
- కెపాసిటీ: 1 నుండి 7½ టన్నులవరకు

హిందూస్థాన్ మోటార్స్ లిమిటెడ్, హిందూ మోటార్, హుగ్లీ, పశ్చిమబెంగాల్

ASP/HM-1/71 TEL

డీలర్లు: తమిళనాడు: జనరల్ మార్కెటింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు • ఫోర్డ్ మోటార్స్ (సౌత్) లిమిటెడ్, మద్రాసు • స్టీన్స్ మోటార్స్ (సౌత్ ఇండియా) లిమిటెడ్, కోయంబతూరు • కాశీ సేఠు కుంబకోణం, • ఏఆర్ ఏ పెనిలాగ నాడార్ అండ్ వి వి వి బాలసుబ్రమణ్య నాడార్, మదురై • ఎస్ ఆర్ జయరాజ్ నాడార్ అండ్ సన్స్ మదురై • ఏఆర్ ఏ పెనిలాగ నాడార్ అండ్ వి వి వి బాలసుబ్రమణ్య నాడార్ అండ్ కంపెనీ, పాళాయంకోట్టాయ్ • ఎస్ ఆర్ జయరాజ్ నాడార్ అండ్ సన్స్ పాళాయంకోట్టాయ్ • ఏఆర్ ఏ పెనిలాగ నాడార్ అండ్ వి వి వి బాలసుబ్రమణ్య నాడార్ సేలం • పాప్యులర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, తిరుచిరాపల్లి • ఆంధ్ర వదేశ్: ఆటోవిన్ లిమిటెడ్ సికింద్రాబాద్ • ఆటోవిన్ లిమిటెడ్, విజయవాడ • శ్రీకృష్ణ మోటార్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్, విజయనగరం • కేరళ: మరికర్ (మోటార్స్) లిమిటెడ్, త్రివేండం • మైసూరు: ఇండియా గ్యారేజ్, బెంగుళూరు • యునైటెడ్ ట్రేడింగ్ కార్పొరేషన్ అండ్ వర్క్‌షాప్ (ప్రైవేట్) లిమిటెడ్, బెంగుళూరు • పాండిచేరి: ఎమ్ ఆర్ హసన్ అండ్ కె మరికర్, కరికల్

సబ్ డీలర్లు: ఆంధ్రప్రదేశ్: శ్రీనివాస మోటార్స్, గుంటూరు • నర్సాయ ఏజన్సీస్ రాజమండ్రి • మైసూరు: భానుదేవ ఆటోమొబైల్ ఏజన్సీస్, బళ్ళారి • రాజా సర్వీస్ స్టేషన్, చిక్‌మాగలూర్ • ఏ ఎస్ కామత్ మెరికర్ • ప్రతాప్ సర్వీసు, మైసూరు • విజయ సర్వీస్ స్టేషన్, షిమోగ.

తిరిగివచ్చే శరణార్థుల భద్రతకు యాహ్యాఖాన్ హామీ

తుంకుఅబ్దుల్ రహమాన్ ప్రకటన: వచ్చేవారం భారతదేశం సందర్శించనున్నట్టు వివరణ

కరాచి, జూలై 21 (ఎ పి)

తూర్పు బెంగాల్‌లో వర్ధిల్లిన అనంతరం వచ్చేవారం భారతదేశం సందర్శించగలనని ఇస్లామ్ రాజ్యాల కార్యదర్శివర్గ వర్తుడు తుంకుఅబ్దుల్‌రహమాన్ నిన్న ఇక్కడ చెప్పారు

భారతదేశంలోని శరణార్థులు ప్రతి ఒక్కరు తిరిగి రావచ్చునని బాంగ్లా దేశపు హామీ ఇవ్వగలమని యాహ్యాఖాన్ చెప్పినట్లు తుంకు తెలిపారని పాక్ రేడియో ప్రసారం చేసినది.

భారతదేశం సందర్శించినప్పుడు యాహ్యాఖాన్ హామీ గురించి శరణార్థులకు తెలుపగలనని తుంకు చెప్పారు.

ఏదేశ అంతర్గత వ్యవహారాలలోను మరోదేశం జోక్యంచేసుకోవే పాక్కు లేదని ఆయన అన్నారు.

దశభాషా పండితులు గుండే రావు హార్కారేకు ఘన సన్మానం

హైదరాబాద్, జూలై 21

శ్రీ మహాంకాళి మాతృశ్రీ దేవాలయ వార్షికోత్సవ సమయాన లాలీదర్వాజ హైదరాబాదులో దేవీ ఆలయ ప్రాంగణమున దశభాషా విశారద సంస్కృత పండితులు శ్రీ గుండేరావు హార్కారీ, సంస్కృత గీతశోక కంఠోపాఠకులు, శ్రీ గులామ్ యాసిన్, పండితులు కవి శ్రీ సుందరాదాద్యులకు శ్రీ కొండాలక్ష్మణ బాపూజీ అధ్యక్షతన దేవాలయ కమిటీ పక్షమున మనసన్మానము జరిగింది

దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రకాశ్ ఈ సభలో పండితులు శ్రీ గుండేరావు హార్కారేకు సాంగత్యము సమర్పించారు. శ్రీ గుండేరావు మార్కండేయ అంతకముందు వేదోక్తరీతిగా బ్రాహ్మణోత్తముల శ్లోక పాఠముల మధ్య వేదికపైకి ఆహ్వానించారు గీతశ్లోక కంఠోపాఠకులు, ప్రముఖ కవి యాసిన్‌కి స్వాగత పత్రం అభినవ కళా సాహితీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. గౌతమ్ సమర్పించారు పండితులు శ్రీ సుందరాదాద్యులకు స్వాగత పత్రం శ్రీ రాధాకృష్ణ సమర్పించారు సన్మాన సభాధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ బాపూజీ కవి పండితులను శాలువలతో, పుష్పమాలాలంకృతులుగావించారు

దశభాషా పండితులు సంస్కృత పాఠనియ నూనూలకు వ్యాఖ్యానం వహించిన ప్రజ్ఞాశాలురైన శ్రీ గుండేరావు హార్కారే మన తరానికి చెందిన ఆదర్శ వ్యక్తిత్వమనీ, వారి పోత్సాహం నేటి యువతరానికి మార్గదర్శకం కావాలనీ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సభను ప్రారంభిస్తూ అన్నారు

ప్రఖ్యాత అభ్యుదయకవి శ్రీ గులామ్ యాసిన్ ప్రాశస్త్యంతమైన కవితా గానం చేసారు.

మతాలు జాతులు మానవులను వేరు చేస్తూన్నాయనీ, దేశాన్ని, మతోన్మాదాన్ని నిర్మూలించాలనీ, భారతీయులమనే పవిత్ర విశాల భావంతో ప్రేమగా ప్రతికాలవ్న భావంగల కవితను ఆవేశంతో గానం చేయగా సభ అత్యంత కరతాళ ధ్వనులతో వినపర్హాన్ని పట్టలేక కరతాళ ధ్వనులు గావించింది శ్రీ గుండేరావు హార్కారే శ్రీ గులాం యాసీన్‌ను ప్రస్తుతి సూచక హారాన్ని విడిచి మానవ సమతా హారాన్ని ప్రేమించే శ్రీ గులాం యాసీన్ మహాకవి కావాలని ఆశీర్వదిస్తూ సంస్కృత శ్లోకాలు రచించగా శ్రీ సుందరాదాద్యులు సభలో విని వింతారు సభ కరతాళ ధ్వనులతో మారు మ్రోగింది

పండితులు శ్రీ సుందరాదాద్యులు కాశీ మాతపై సంస్కృత శ్లోకాలు గానం చేసారు

సన్మాన సభాధ్యక్షులు కొండాలక్ష్మణ్ బాపూజీ శ్రీ గులామ్ యాసీన్ భావాలను ఉటంకిస్తూ జాతీయ భావాలు గలిగి, అందరము భారతీయులం అనే ఉదాత్త భావాలు ప్రబోధించే శ్రీ యాసీన్ కవిత్వం ఉత్తమంగా ఉన్నదని ప్రశంసించారు దేవాలయ కమిటీ పక్షాన కవి పండితులకు సన్మానించుట ఎంతేని ముదావహమని అన్నారు జాతి విద్వేషాన్ని వారిగొల్చి, మత కల్లోలాలను సృష్టించేందుకు ప్రయత్నించే వారికాసాన ఎత్తుగడలను ఒక కంట పెట్టి, బంగ్లాదేశ్ పై కిరాతక క్రూర హింసాకాండను నలువుతున్న పాక్ దుష్కార్యులు ఖండించి, ఐకమత్యంతో మెలగాలన్నారు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకై పోరాడుతున్న బంగ్లా ప్రజలకు అండగ నిలిచి యువకులంతా నడుం బిగించి, దేవశక్తిని ప్రసాదించుకొని, ముక్తకంఠంతో పాక్ దమననీతిని ఖండించాలని చెప్పారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రకాశ్ అభివందనములతో సన్మానసభ దిగ్విజయంగా ముగిసింది

కుమారి సరితా ఆస్థాన కుమారి జి. అనసూయాదేవీలు కాశీమాతపై రచించిన కవితలు సభలో వినిపించారు. దేవాలయ పక్షాన వారికి లభించిన బహుమతులను శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రదానం చేసారు

శ్రీ మాతేశ్వరీ మహాంకాళి దేవాలయ పక్షాన పండిత, కవుల సన్మానం జరుగడం కాశీ ఉత్సవాలలో ప్రత్యేకంగా స్మృత్యంతమై నిలిచిన ఘట్టమిది. శ్రీ డి. లక్ష్మణరావు వైద్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రకాశ్ సన్మానములను సమర్పించారు చేసారు.

నర్సంపేట సమితి గ్రామాల్లో మంచినీటి సరఫరా పథకాలు

నర్సంపేట, జూలై 21

వరంగల్లు జిల్లా నర్సంపేట పంచాయతీ సమితి సమావేశం గత గురువారం నాడు సమితి అధ్యక్షుడు శ్రీ జి. ప్రభావరెడ్డి అధ్యక్షతన జరిగింది సమితిలో అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి సమీక్షించారు

సమితిలో లక్ష రూపాయల ఖర్చుతో పాఠశాల భవనాలను నిర్మించే ప్రతిపాదనలు ఆమోదించారు ప్రస్తుత ఖరీఫ్‌పంట కాలంలో ఐ.ఎం.ఎస్ బుకాల నిమిత్తం కేటాయించిన లక్షరూపాయలు సరిపోవనీ ఇంకా ఎక్కువ మొత్తాలను కేటాయించాలని కోరారు

1971-72 సంవత్సరంలో పౌష్టిక ఆహార పథకాలను అమలు జరపడానికి నర్సంపేట, ద్వారకపేట, అలంకానిపేట నెక్కొండ, చంద్రుగొండ, నూరువల్లి, కమ్మనల్లి, దుగ్గొండి ముంచిపుల్ల, రేలకుంట గ్రామాలను ఎంపిక చేసారు

ఉద్యానవనాలు, కోళ్ళ పెంపకం కేంద్రాల ఏర్పాటుకు సమితి హెడ్‌క్వార్టర్సులో ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని సమావేశంలో నిర్ణయించారు పౌష్టికాహార కార్యక్రమాల డైరెక్టరు కుమారి తులశమ్మ యిటీవల సమితిలోని గ్రామాలలో పర్యటించింది

కొనవరం, రేలకుంట, నెక్కొండ, దుగ్గొండి, లెంకలపల్లి గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలను ప్రభుత్వంమంజూరు చేసింది బ్లాక్ అభివృద్ధిఅధికారి శ్రీ మహమ్మద్ నిజాముద్దీన్ సమావేశంలో ప్రసంగిస్తూ 1971 జూన్ నెలలో సమాజాభివృద్ధి కార్యక్రమం క్రింద కమ్యూనిటీ పనుల నిమిత్తం 24 వేల రూపాయలు ఖర్చుచేయడం జరిగిందనీ 16 పనులలో 12 పనులు పూర్తిఅయినవనీ అన్నారు హరిజనులకు ఇండ్ స్థలాలు కేటాయించడానికి 41 గ్రామాలలో భూమి సేకరణ పనులను చేపట్టాలని కూడా ఆయన అన్నారు

లాల్ దర్వాజాలో కవి సమ్మేళనం

హైదరాబాద్ జూలై 21

లాల్ దర్వాజలో శ్రీ మహాంకాళి మాతేశ్వరి వార్షికోత్సవ (నవరాత్రి) సందర్భంగా దేవాలయ కమిటీ పక్షాన 'మాతేశ్వరి' పై గత శుక్రవారంనాడు కవి సమ్మేళనము ఏర్పాటుచేసారు

నగరంలోని సాహిత్య సాంస్కృతిక సంస్థలైన 'అభినవ కళా సాహితి; 'సాహితీలత', 'ఉషస్సు' సంస్థలకుచెందిన పదహారు యువకవులు పాల్గొన్నారు.

దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, 'అభినవ కళాసాహితి' అధ్యక్షుడు శ్రీ కె. ప్రకాశ్ కవిసమ్మేళన సభకు అధ్యక్షత వహించారు. పాల్గొనటంలో శ్రీ వేంకట రమణశాస్త్రి సంస్కృతంలో దేవినిస్తోత్రిస్తూ శ్లోకములు పఠించారు.

'సాహితీలత' సంస్థాపకుడు శ్రీ సుందరాదాద్యులు, అభినవ కళాసాహితి సంస్థకు సలహాదారుడు శ్రీ గులామ్ యాసీన్, శ్రీ కన్నోజు లక్ష్మీకాంతం, సి. యస్. ఆచార్య, కుమారి సరితా ఆస్థాన కుమారి జి. అనసూయ, కుమారి శోభ ఆస్థాన, శ్రీయుతులు మరిగంటి పాండురంగాచార్య, రాధాకృష్ణ, ఎమ్ ఎస్ కుమార్, తిరునగరి మురళి, రఘుశ్రీ, ఏ. సత్యనారాయణ, ఎమ్. బి. రామారావు 'అభినవ కళా సాహితి' ప్రధాన కార్యదర్శి ఎమ్. వి. గౌతమ్ బాబు, జి. జగదీశ్వర్, తదితరులు కవితాగానంచేసి సభికులను రంజింపచేసారు

శ్రీ గులామ్ యాసీన్ మాట్లాడుతూ హింసా, విద్వేషపూరిత వాతావరణాన్ని నిర్మూలించాలనీ, సర్వమత సమాదరణ, జాతీయ భావోన్నతి ఆధ్యాత్మిక చైతన్యానికై ఉపయోగపడే రచనలు చేసి సమాజ కల్యాణాన్ని ఆశించాలని, ద్వేషం హింస, మత దురహంకారాలను ప్రబోధించడం సాహిత్య లక్షణం కాదనీ, యువ కవులందరు ఏకమై రచనలు సాగించాలనీ అన్నారు

అంతకుముందు దేవాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ డి. లక్ష్మణ్‌రావ్ వైద్య స్వాగతోపన్యాసంలో సంఘ దురాచారాలు అన్యాయాలపై ధ్వజమెత్తి అపూర్వ రచనలు గావించిన యువకవులను అభినందించారు

సభాధ్యక్షుడు శ్రీ కె. ప్రకాశ్ యువ కవులను చమత్కారయుతంగా సమాదరించేనూ తానూ కవితాగానం చేశారు

'అభినవ కళాసాహితి' ఉపాధ్యక్షుడు శ్రీ లవకుమార్ వందన సమర్పణచేసారు

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నూతన డైరెక్టర్ శ్రీ వి. ఎస్. ఎస్. కాంపర్ గౌరవార్థం రవీంద్ర భారతిలో ఆంధ్రప్రదేశ్ వాణ్య సంఘం ఇటీవల ఒక సమావేశం ఏర్పాటు చేసినది రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ ఎ. జానుదేవరావు ఆ సందర్భంలో ప్రసంగించినప్పటి దృశ్యం

మున్సిపాలిటీల దర్యాప్తు సంఘం రాయలసీమ పర్యటన

హైదరాబాద్, జూలై 21

మునిసిపాలిటీల ఆర్థిక వ్యవహారాల పరిశీలక ఉన్నతాధికారి సంఘం అధ్యక్షుడు శ్రీ సి. నరసింహ్మం, సభ్యుడు-కార్యదర్శి శ్రీ మొహమ్మద్ షబీర్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి, మునిసిపాలిటీల పర్యవేక్షణ, ఆర్థిక అవసరాలు, ఆర్థిక వనరులు తదితర విషయాలనుగూర్చి మునిసిపాలిటీల అధ్యక్షులతోను, కమిషనర్లతోను చర్చించి వారి అభిప్రాయాలను సేకరించారు. శ్రీ ఎం. లోకనాథన్, ఐ. ఎ. ఎస్. శ్రీ ఎస్ ఆర్ శంకరన్ ఐ.ఎ.ఎస్, పొవెన్ ఎం ఎ ముత్తాలిఫ్. శ్రీ సి. హెచ్ హనుమయ్య ఎం ఎల్ ఎ వరంగల్లు నిటి మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ ఉమారెడ్డి యీ సంఘంలోని యితరసభ్యులు.

ఈ సంఘం అధ్యక్షుడు సభ్యులు కర్నూలులో మునిసిపాలిటీల అధ్యక్షులు, అధికారులతో చర్చించినతర్వాత ఆగస్టు 3 వ కర్నూలులోని మునిసిపల్ సంస్థలను దర్శిస్తారు.

ఆగస్టు 4 వ కడప, ఆగస్టు 5 న తిరుపతి, ఆగస్టు 9 న చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలుజిల్లాలకు చెందిన మునిసిపల్ అధ్యక్షులు యితర అధికారులతో తిరుపతిలో సమావేశమవుతారు. ఆగస్టు 7 నెల్లూరులో మునిసిపల్ అధికారులతో సమావేశం ఆగస్టు 8 న నెల్లూరులో మునిసిపాలిటీ సంస్థల తనిఖీ.

ఈ సంఘం పరిశీలించే విషయాలలో ఆసక్తిగల వ్యక్తులు సంస్థలు వ్యక్తిగతంగాగానీ, వ్రాతిమూలంగాగానీ ఆయా ప్రదేశాలలో తమ సూచనలను అందజేయవచ్చు.

జంట నగరాలను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు ప్రతిపాదన

పౌరశీలకు ముఖ్యమంత్రి హామీ

పౌరశీలకు సంఘం సిఫార్సుచేస్తే

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్, జూలై 22

హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలను ప్రత్యేకంగా ఒక జిల్లాగా ఏర్పాటు చేసి ప్రస్తుత హైదరాబాద్‌జిల్లాలోని ఇతర గ్రామీణ ప్రాంతాలను మహబూబ్‌నగర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలను కలిపి ఒక కొత్త జిల్లాగా ఏర్పాటు చేయవచ్చునని అయితే తెలంగాణా ప్రాంతీయ సంఘం ఇందుకు నిర్దిష్టమైన సిఫార్సులను పంపించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు

రాష్ట్ర విధానసభ ప్రశ్నోత్తరాల సమయంలో జోక్యంచేసుకుంటూ ముఖ్యమంత్రి యీ విషయం చెప్పారు.

అనేక సంవత్సరాల క్రిందట వచ్చిన యీ ప్రతిపాదన విషయంలో ఏమి జరిగినదని శ్రీ ఎం. మాణిక్యరావు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి యీ విషయం చెప్పారు

ప్రజలు ఎంతో కాలంగా ఆందోళన జరుపుతున్నప్పటికీ విజయనగరం ప్రధాన కేంద్రంగా కొత్త జిల్లా ఇంత వరకు ఏర్పాటు చేయలేదని, ప్రజలు వద్దంటున్నా ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేసి వారి పైచేయి అని శ్రీ కె. ప్రభాకర రావు విమర్శించారు. స్థానీయ ప్రాంతం వంతులుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఒంగోలు జిల్లా ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని అందువల్ల దానికి ప్రాధాన్యం ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు

తూర్పుగోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో జనాభా 90 లక్షలకు మించి పోయినదని అందువల యీమూడు జిల్లాలను విభజించి నాలుగు జిల్లాలుగా చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు

ఇండోచైనా పట్ల చైనా వైఖరి మారే ప్రసక్తిలేదు'

అసలు సంబంధాల కంటె అమెరికన్ సేనల ఉపసంహరణ ముఖ్యమని చౌఎన్‌లై స్పష్టీకరణ

పెకింగ్, జూలై 21 (ఏ ఎస్.పి)

అమెరికాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకోవడంవల్ల ఇండోచైనా ప్రజల పోరాటంపట్ల చైనాసంఘీభావానికి భంగం కలగదని చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రకటించారు

అమెరికా తన సేనలను ఉపసంహరించుకోవడమనేదే పెకింగ్ దృష్టిలో తక్షణావశ్యకమైనదని ఒక అమెరికన్ యూనివర్సిటీ బృందానికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మట్లాడుతూ చౌఎన్‌లై చెప్పారు

పెకింగ్ సందర్శించ మన్నటు నిక్సన్ ప్రకటన చేసిన అనంతరం తొలిసారిగా మాట్లాడిన ఆఇంటర్వ్యూపాఠాన్ని నిన్ననే పత్రికలకు అందజేసారు.

"మన్మందుగా పరిష్కరించవలసినది ఇండోచైనా సమస్యకుఅని పెకింగ్ గట్టిగా అభిప్రాయ పడుతున్నది ఆ పరిష్కారానికి కృషి చేస్తున్నామంటే ఇండోచైనా ప్రజల శ్రేయస్సు దృష్ట్యాసే కాక అమెరికా ప్రజల శ్రేయస్సుదృష్ట్యా కూడా ఆ కృషి చేస్తున్నామని భావించాలి" అని చౌఎన్‌లై అన్నారు.

వియత్నామ్ నుండి అమెరికా దాని మిత్ర దేశాలూ తమ సేనలను ఉపసంహరించుకోవడం ముఖ్యం అమెరికా చైనా మధ్య సత్సంబంధాల నెలకొల్పు కోవాలనే దానికంటె ఆ సేనల ఉపసంహరణ అత్యర్థన జరిగినది ఒక్క వియత్నామ్ నుండే కాక మొత్తం ఇండోచైనా నుండే అమెరికా తన సేనలను ఉపసంహరించుకోవాలి అంతేకాక సైనిక స్థావరాలను కూడా తొలగించి వేయాలి అదే చైనా వైఖరని చౌఎన్‌లై స్పష్టం చేసారు

"అసమానమైన యుద్ధంలో బలహీనమైన అమెరికా ప్రజలకు ఇష్టంలేదు కాబట్టి సేనల ఉపసంహరణ అనేది అమెరికా ప్రజలకు అత్యంత ముఖ్యమైనదని భావిస్తున్నాడు" అని చౌఎన్‌లై చెప్పారు.

వియత్నామ్ సమస్య పరిష్కారానికి ఈనెల ఒకటవతేదీన వియత్నాంలో నూచించిన సప్తసూత్ర పథకాన్ని సంపూర్ణంగా బలపరుస్తామని ఆయన చెప్పారు

జపాన్‌లో సైనికాధికారి నత్సి ధోరణి తైవాన్, దక్షిణ కొరియా సమస్యలవల్ల కూడా అమెరికాతో సంబంధాలఏర్పాటుకు ఇబ్బందిగా ఉన్నదని చౌఎన్‌లై చెప్పారు. అయితే ఆ సమస్యలను పరిష్కరిస్తేనే అమెరికాతో సంబంధాలను మెరుగు పరచుకుంటామనే పరతు మాత్రం విధించలేదు

పెకింగ్‌తో సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలంటే మొత్తం చైనా ప్రజలను పెకింగ్ ప్రతినిధ్యమే ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు అమెరికా గుర్తించాలి చైనాలో తైవాన్‌కూడా ఒక రాష్ట్రం కాబట్టి దాని వ్యవహారాలలో ఇతరులెవరూ జోక్యంచేసుకోరాదు ఒక్కడ చైనా, అక్కడ తైవాన్ రెండూ చైనాప్రజల ప్రాతినిధ్యం వహిస్తున్నాయనే వాదన అసంగతమైనది. ఐక్యరాజ్య సమితిలోకూడా అదేసూత్రాన్ని తీసుకువస్తే చైనా సభ్యత్వం స్వీకరించేదే లేదు "తైవాన్ స్వాతంత్ర్యోద్యమ"మనే దానిని జపాన్ మద్దతుతో అమెరికా, జపాన్ దేశీయులు పాగిస్తున్నారు కాబట్టి దానిని పెకింగ్ వ్యతిరేకిస్తున్నది తైవాన్ నుండి అమెరికా తన సేనలను సంపూర్ణంగా ఉపసంహరించుకోవాలి. తైవాన్ స్వతంత్రతని చెప్పి వాషింగ్టన్ కుదుర్చుకున్న ఒప్పందం న్యాయ విరుద్ధమైనది. తైవాన్ విషయంలో అదే పెకింగ్ వైఖరి దానిలో మార్పు అనే ప్రసక్తి లేదని చౌఎన్‌లై స్పష్టం చేసారు

పరిగి తాలూకాలో కరువు పరిస్థితి

సహాయక చర్యలకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 21

హైదరాబాద్‌జిల్లా పరిగి తాలూకాలో వానలు లేక కరువు పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా ఈ ప్రాంతంలో సహాయక చర్యలు ప్రారంభించాలని పరిగి నర్సింహ్మారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

పరిగి తాలూకాలో నెల రోజుల క్రితం మూసుల వర్షపాతము తర్వాతవ్యవసాయదారులు పునాస విత్తనాలు వేసిన దారిద్ర్యత ఎక్కడ వేసి వంకు వర్షాలులేని కారణంగా పరిస్థితులు దారుణంగా పరిణమించాయి

మొలకలన్నీ ఎండిపోతున్నాయి ఎండిన జొన్న మొలకల మేసి పశువులు మరణించడము కూడా ప్రారంభమయినది పరిస్థితి ఎలాపోవుచున్నవి పశువులకు మేతలేదు దాలా దూరంగా ఉన్న షాద్ నగర్ తాలూకా నుండి మేత కొని తీసుకొని రావలసి వస్తున్నది కూలివారికి పనులు లేవు తిండిగింజలు దొరకడం లేదు ప్రజలు దాల యిబ్బందులతో గురి అవుతున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి పనులు కల్పించవలసినది గా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పెద్దిరెడ్డి గూడెంలో శ్రీ ఆండాళ్ జయంతి

హైదరాబాద్, జూలై 21

ఈ నెల 26వ నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా పెద్దిరెడ్డిగూడెంలోని శ్రీ పాత నృసింహ్మస్వామి దేవస్థానంలో శ్రీ ఆండాళ్ జయంతి ఉత్సవం జరుగుతుంది

ఉదయం 7 గంటల నుండి స్వస్తి వాచకం, అమ్మవారికి నవకలశ అభిషేకం పుష్పాలంకరణ, పురాణ ప్రవచనం, సుందరకాండ భగవద్గీత పారాయణము జరుగుతాయి.

ఈ ఉత్సవానికి విచ్చేసిన పండితులకు సన్మానం కూడా జరుగుతుంది.

బక్షీర్ బాబా జన్మదినోత్సవం

హైదరాబాద్ జూలై 21

గత 15వ తేదీన నారాయణగూడలోని శాంతివిలాస్‌వద్ద శ్రీ బక్షీర్‌బాబా 30 వ జయంతిని భక్తులు వైభవోపేతంగా నిర్వహించారు

జన్మదినోత్సవం మనకు నలంతో పాన్పి, దుఃఖాన్నీ తూడా కలిగిస్తుంది జీవితానికి నియమితమైన కాలవ్యవధిలో ఒక్కొక్క సంవత్సరం గడచిపోయి క్రమంగా మరణానికి సమీపమనుంచి అవుతూండటంచే దాయకం తగ్గిపోతూ వచ్చే జన్మదినోత్సవం నిర్వహణలో కలిగే ఆనందం అర్థరహితం అవ్వమాట" అని సందేశమిచ్చారు శ్రీ బక్షీర్‌బాబా

బక్షీర్‌బాబా జయంతి నగరంలో జరపటం ఇదే ప్రథమం

శాంతినగర్‌లోనిసాయినివాస్‌లోబక్షీర్ బాబా జయంతి ఉత్సవాల సందర్భంగా ఆనాటి తెల్లవారుజాము సమయంలోనే భక్తులందరూ ఆయనకు హారతిఇచ్చి, ఆయనదేహానికి నూనెరాచి ఒక్కొక్కరు ఒక్కొక్క చెంబులో ఆయనపై నీరు పోస్తూ ఆయనకు మంగళ స్నానం చేయించారు మంగళ స్నానానంతరం బాబా అర్చన, పాదపూజ జరిగాయి,

సాయంత్రం మరల అర్చన, భజన జరిగిన తర్వాత బాబాను చక్కగా అలంకరించిన కారులో మంగళ వాద్యాలతో సహా నారాయణగూడ తీసుకొని వచ్చారు.

సికింద్రాబాద్‌లో శ్రీ ఆండాళ్ తిరుకల్యాణం

సికింద్రాబాద్ జూలై 21

ఈ నెల 26న సికింద్రాబాద్‌లో కోనేరు వీధిలోని శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్ దేవస్థానంలో శ్రీయుతులు వి. డి. తిరువన్న ఫిదర్లియార్ రాజా జగన్నాథరావు ప్రముఖ వోలులు శ్రీ ఆండాళ్ తిరుకల్యాణము జరిపిస్తారు సాయంత్రం 7 గంటలకు దేవస్థానం వద్ద ఊరేగింపు జరుగుతుంది

భైరతాబాద్ సెంట్రల్ ఎస్టేట్‌లో 25-7-1971 తేది ఆదివారం ఉదయం 10-00 గంటలకు వ్యాపారస్థులతో అత్యవసరం సమావేశం. ఉజుల అంతస్తుల ప్రస్తుత మైన నిర్మాణంలో గల బిల్డింగ్ నెం: 6-2-651 లో 3100 చ. గజములు 7 భాగాలు లేదా ఒకే లాట్

ఎస్టేట్(సేల్స్)కార్పొరేషన్ రిజిస్టర్డ్
న్యూ ప్యారడైజ్ లాడ్జిలోపల
మోజంజాహి మార్కెట్
ఫోన్: 61641
(Khan & Sons)

150 సంవత్సరాలు



మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా ఉన్నదా? లేక మీకు బాల అనుభవం గల డాక్టరిక్ సిఫారసు కావలసినదా సంప్రతించండి బలహీనతకు, నరాల బలహీనతకు చికిత్స చేయబడును. 161 సంవత్సరాలనుంచి ప్రత్యేకమైన వారి ఇంటి వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు ఆయనను మీరు సంప్రతించి కొత్త జీవితమునకు ఆశ కలిగి బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు? చికిత్సగోప్యముగాఉంచబడును. మందులు, యంత్రాలతో చికిత్స చేయబడును వెంటనే గుణమిచ్చును సంప్రతించుటకు వేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు 6-00 నుండి 8-00 వరకు ఫోన్ నెంబర్ 25401

మోడరన్ డిస్పెన్సరీ
వెంకటేశ్వరా టాకీస్ వద్ద వన్ వే రోడు
నారాయణగూడ చౌరస్తా హైదరాబాద్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

స్పెషల్ (ఫడ్) సర్కిల్, హైదరాబాద్

టెండర్ నోటీసు

1. టెండర్ నోటీస్. నెం: 1/71-72 ఫుడ్ సర్కిల్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

పి. డబ్లు. డి. పబ్లిక్ హెల్త్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిస్టరయిన కంట్రాక్టర్లు, ప్రముఖ కంపెనీల నుండి దిగువ తెల్పిన పనులకు ప్రతిదానికి ఎదురుగా పేర్కొన్న తేదీలో సా: 4-00 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పెషల్ సర్కిల్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సర్దార్‌మహల్, దార్మిబార్‌వద్ద హైదరాబాద్-2 (ఆం ప్ర)కు అందునట్లుగా టెండర్లు కోరుచున్నారు.

టెండరు అదేరోజు సాయంత్రం 4-30కు (భారత కాలమానం ప్రకారం) తెరువబడును. టెండర్లు ఆమోదించిన ప్రతినిధులు హాజరు కావచ్చును

వరుస సంఖ్య	పనిపేరు	కంట్రాక్టు వద్దతి	ధరావతు వైఖరి	పని పూర్తయు గడువు	అమ్మకం పన్నుతో టెండర్ డాక్యుమెంట్ సెట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాక్యుమెంట్ సరఫరా ధరఖాస్తు తీసుకొనే ఆఖరు తేది	టెండర్ డాక్యుమెంట్లు లభించే తేది	టెండర్లు తీసుకొనే ఆఖరు తేది
1	2	3	4	5	6	7	8	9
I	మూసీనది నుండి గౌలిగూడ టెలిఫోన్ ఎక్స్ఛేంజివరకు రుపిలెటింగ్ అప్‌టు సాగర్ కాల్వరిచ్ నెం. 1.							
1వ భాగం:	మూసీనదిమండి ఆర్. టి. సి. కాంపౌండ్	ఎల్. ఎస్	రు: 7,500/-	ఒక నెల	రు: 10.85	26-7-1971	27-7-1971 నుండి 28-7-1971	29-7-1971
2వ భాగం:	ఆర్ టి సి కాంపౌండ్ నుండి గౌలిగూడ పోలీస్‌స్టేషన్‌కు రూట్టి లేటింగ్ అప్‌టుసాగర్ కాల్వ	ఎల్. ఎస్	రు: 10,000/-	ఒక నెల	రు: 10.85	26-7-1971	... ...	... ...
3వ భాగం:	కాల్వరోడ్ లైనింగ్ నిర్మించుట పోలీసు స్టేషన్‌వద్ద కనెక్షన్లు	ఎల్. ఎస్.	రు: 2,500/-	ఒక నెల	రు: 10.85	26-7-1971	27-7-1971 నుండి 28-7-1971	29-7-1971
4వ భాగం	గౌలిగూడ ఫెర్‌స్టేషన్ నుండి గౌలిగూడ టెలిఫోన్ ఎక్స్ఛేంజివరకు రూట్టిలేటింగ్ అప్‌టుసాగర్ కాల్వ	ఎల్. ఎస్.	రు: 4,500/-	ఒక నెల	... ...	... ...	... ...	... ...
II								
1వ భాగం:	హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం: 1లో రాయికుంట చెరువు అదనపు నీటిని మళ్ళించుటకు మానసరీ డ్రెయిన్ నిర్మించుట	ఎల్. ఎస్.	రు: 6,628/-	... ...	రు: 9.80	... ...	... ...	... ...
2వ భాగం:	హైదరాబాద్ బంజారాహిల్స్‌లో రాయికుంట చెరువు అదనపు నీటిని మళ్ళించుటకు మానసరీ డ్రెయిన్ నిర్మించుట:- లాంక్ బండ్ గట్టిదనంతోనవో మళ్ళించు ఏర్పాట్లు: రాయికుంట చెరువు రిపేర్లు:	ఎల్. ఎస్.	రు: 2,295/-	... ...	రు: 9.80	... ...	... ...	... ...
3వ భాగం:	హైదరాబాద్ బాదర్‌ఫుల్ దర్వాజ్ విద్యుదీకరణ మరికాల్వ మళ్ళింపు-	ఎల్. ఎస్.	రు: 4,095/-	ఒక నెల	రు: 9.80	26-7-1971	27-7-1971 నుండి 28-7-1971	29-7-1971
4వ భాగం:	శంకర్‌నగర్‌వద్ద కాల్వ మళ్ళింపులో వంటకాల్వకు అభివృద్ధి పనులు.	... ...	రు: 515/-	... ...	... ...	... ...	... ...	... ...

గమనిక: 1. పైన పేర్కొన్న టెండర్ డాక్యుమెంట్ ఖరీదు అడిషనల్ కమిషనర్/స్పెషల్ ఆఫీసర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి మున్సిపల్ కార్పొరేషన్ బిజినెస్‌లో చెల్లించి నగదు చలాన్ టెండర్ డాక్యుమెంట్ల దరఖాస్తుకు జతపరుచవలెను లేనియెడల టెండర్ షెడ్యూల్ యివ్వబడదు

2. మినియార్డర్లు, చెక్కులు, బ్యాంక్ డ్రాఫ్టులు అంగీకరించరు

3. పాను, స్పెసిఫికేషన్‌లో టెండర్ డాక్యుమెంటు సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, ఫుడ్స్ సర్కిల్, ఎమ్ సి హెచ్ సర్దార్ మహల్, హైదరాబాద్-2 నుండి పైన పేర్కొన్న తేదీలలో మున్సిపల్ కార్పొరేషన్ బిజినెస్‌లో "2" డివిజన్ వద్దకు చెల్లించి వైకం, చలాన్ చూపించి పొందవచ్చును.

4. సరైన కారణం చూపక ఏ టెండరయిన లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు లేదా అంగీకరించుటకు కాంపిటెంట్ అధికార

క్రీడాభూమి

లార్డ్స్‌లో ఇంగ్లాండ్‌తో నేడు మొదటి టెస్టుకు ఇండియా సర్వసన్నద్ధం

లండన్, జూలై 21 (పి. టి. ఐ)

రేపు లార్డ్స్‌లో ప్రారంభం కానున్న మొదటి టెస్టు పోటీలో ఇంగ్లాండు జట్టును నంపూర్ణ శక్తితో ఎదుర్కొనడానికి ఇండియా జట్టు సర్వసన్నద్ధంగా ఉన్నది

ఇండియా జట్టు ఈ ఇంగ్లాండు పర్యటనలో ఇదివరకు ఎనిమిది కౌంటీ మ్యాచ్‌లను ఆడి అవసరమైన అనుభవాన్ని గడించినది

ఈ రెండు దేశాల మధ్య ఇంత వరకు జరిగిన 37 టెస్టు పోటీలలో ఇంగ్లాండు జట్టు 18 టెస్టు పోటీలను, ఇండియా జట్టు మూడింటినీ గెలుచుకున్నది మిగతా పదహారు డ్రా అయినవి

ఈ టెస్టులు ఇంగ్లాండులో అరువదనంలోనూ, ఇండియాలో నాలుగు వదనంలోనూ జరిగాయి ఇంగ్లాండు గెలుచుకున్న పదెనిమిది టెస్టు పోటీలలో ఆరు లార్డ్స్ మైదానంలో ఆడినవే.

ఈసారి లార్డ్స్‌టెస్టును గెలుచుకొని వాడేకర్ బృందం చరితను సృష్టించ గలదా? కికెట్ అట ఊహాతీతమైనది అయితే ఇంతవరకు జరిగిన మ్యాచ్‌లలో ఇండియా జట్టు ప్రదర్శించిన ప్రతిభను బట్టి అంచనావేసే పైప్రశ్నకు సమాధానం "ఐ"ననే చెప్పవచ్చు

ఇంతవరకు ఆడిన ఎనిమిది మ్యాచ్‌లలో ఇండియా ఐదింటిని గెలుచుకున్నది రెండు డ్రా అయినవి ఒకే ఒక్క మ్యాచ్‌లో ఓడిపోయినది.

అయితే లండన్ నగరాకాశం నేడు మేఘావృతమై అననుకూల వాతావరణం ఉండగలదన్న భయాన్ని కలిగిస్తున్నది చినుకులు పడితే ఇండియాజట్టుకై అసౌకర్యం.

జూలై 30న డేవిస్‌కప్ టెన్నిస్ సెమీఫైనల్స్

న్యూఢిల్లీ, జూలై 21 (యు ఎస్ ఐ.)

అంతర్జాతీయ డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలు సెమీఫైనల్స్ ఇండియా-రుమేనియా జట్ల మధ్య ఈ నెల 30 నుండి ఆగస్టు 1 వరకు ఇక్కడి నేషనల్ స్పోర్ట్స్‌క్లబ్ గరకమైదానంలో జరుగుతాయి

ఇండియాజట్టులో కలకితాకు చెందిన మాజీ జూనియర్ చాంపియన్ విజయ్ అమృతరాజ్‌ను చేర్చారు ఈ కొత్త చేర్పు మినహా, మిగతా వారందరూ ఇటీవలటోక్యోలో జరిగిన తూర్పుమండలం సెమీఫైనల్స్‌లో జపాన్‌పై గెలుపును సాధించిన క్రీడాకారులే ఉండగలరని ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఆర్. కె. ఖన్నా ప్రకటించారు.

విశ్వవిద్యాలయాల జట్టుపై భారత హాకీజట్టు గెలుపు

పాటియాలా, జూలై 21 (యు.ఎస్ ఐ)

సింగపూరు పర్యటనకై శిక్షణపొందుతున్న భారత హాకీజట్టు నేడు సంయుక్త విశ్వవిద్యాలయజట్టు 6-1 గోల్స్‌తో ఓడించినది

గణేశ్, వినోద్‌ల చెరి రెండుగోల్స్‌ను కుల్వంత్, అశోక్‌లు చెరి ఒక్కొక్క గోలును కొట్టారు

బంగ్లాదేశ్‌కు మద్దతుగా ఆగస్టు 9న ఢిల్లీలో ఊరేగింపు

అధికార కాంగ్రెస్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 21 (యు.ఎస్ ఐ)

బంగ్లాదేశ్‌కు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ అధికార కాంగ్రెస్ వచ్చేనెల 9వ తేదీన ఇక్కడ పెద్ద ఊరేగింపును నిర్వహించ తలపెట్టిందనీ, సెక్యులరిజమ్, సోషలిజమ్‌ల పట్ల తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ ఊరేగింపులోని సభ్యులు నినాదాలు చేస్తారనీ అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నిన్నరాత్రి తెలియజేశారు.

దేశం నలుమూలలనుండి దాదాపు పదిలక్షలమంది ఈ ఊరేగింపులో పాల్గొంటారని కూడా ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ పరిస్థితి తమ స్వార్థ ప్రయోజనాలకై వినియోగించుకోనజూస్తూ జనసంఘం తదితరపార్టీలు ప్రజలలో కలుగచేసిన్న అనుమానాలు తొలగించివేసేందుకై ఈ ఊరేగింపు తీసుకొస్తామని ఆయన అన్నారు.

ఆగస్టు 9న ఢిల్లీలో ఊరేగింపు జరగనున్నదని శ్రీ యు.ఎస్ దీక్షిత్ అధ్యక్షుడుగానూ శ్రీ చందజిత్ యాదవ్ కన్వీనర్‌గానూ ఒక కేంద్ర కమిటి ఏర్పడింది.

"సాహితీ సిరులు" సంస్థ ఆధ్వర్యాన ఆంధ్ర సారస్వత పరిషత్తులో శ్రీ ఉప్పల సత్యనారాయణ చార్య రచించిన "సిరులు నగరాలు హేమంత శిఖరాలు" అనే కావ్యావిష్కరణ ఇటీవల జరిగినది శ్రీయుతులు పాటిబండ మాధవశర్మ, ఉప్పల సత్యనారాయణాచార్య, దేవులపల్లి రామానుజరావు కె. వి. రాజారావు దివాకర్ల వెంకటావధాని, సి. నారాయణ రెడ్డి, కె. నారాయణరాజులను చిత్రంలో చూడవచ్చు.

వతన్ కూడా ఆసి అనే హెకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అపీలు

ప్రభుత్వం చర్యలుగైకొంటున్నదని రెవిన్యూ మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి పత్రికిధి)

హైదరాబాద్, జూలై 21

తెలంగాణా ప్రాంతంలోని వతన్‌దార్ల 'వతన్' కూడా ఆసి కిందికే వస్తుందంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును నవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు దరఖాస్తు చేయనున్నది.

రాష్ట్ర విధానసభలో శ్రీయుతులు ఎన్ రామచంద్రారెడ్డి, సి. జంగారెడ్డి నేడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి పై విషయాన్ని తెలిపారు.

హైకోర్టు తీర్పుచెప్పి పదిమాసాలు గడిచిపోయిందని. తీర్పును కిరసాహెబ్‌దాని అమలుకు ఆదేశాలు జారీ చేయలనీ లేదా సుప్రీంకోర్టు నుండి స్టే ఆర్డర్ తీసుకరావాలని శ్రీ రామచంద్రారెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు

ఈ కేసుకు సంబంధించిన వివిధ అంశాలగురించి పరిశీలించవలసిఉన్నదని సుప్రీంకోర్టుకు అపీల్ చేసేందుకై తగిన చర్యలు గైకొనవలసిందిగా ప్రభుత్వ న్యాయవాదులకోరినట్టు శ్రీతిమ్మారెడ్డివివరించారు

స్వరణ్ సింగ్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

జాన్‌ను నియమించిన విషయం ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీ రాజ్‌నారాయణ్ ప్రశ్నించగా సభ్యులకి తెలిసినదానికంటే ప్రభుత్వానికి ఎక్కువగానే తెలుసనని రక్షణ కార్య పథకాలు నన్నదంగా ఉన్నాంకాని వివరాలు చెప్పడం ఉచితం కాదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

సూతనంగా ఆవిర్భవించిన బాంగ్లాదేశ్‌పై దాడి భారత దేశంపై దాడిగా పరిగణించాలని శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు

నాగర్వాలా కేసు

(1వ పేజీ తరువాయి)

విచారణమైపడని నిర్ణయానికి రావలసి వచ్చిన్నది.

నేరం ఒప్పుకొంటూ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకొన్న 2 గంటలలోగానే 251-ఎ(1) 1) క్రింద జరగవలసిన తతంగమంతా ముగిసినట్టు రికార్డులు పరిశీలనవల్ల తెలుస్తున్నది

తనకు విచారణ వృత్తాంతం అందినతరువాత పరిశీలించుకొని, సంప్రదించుకొనడానికై నిందితునికి సమంజసమైన అవకాశం ఇవ్వలేదని నిర్ణయానికి రావలసి వస్తుంది

ఉత్పత్తిదారుల సభ

(1వ పేజీ తరువాయి)

హరించి, రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితిని దాటటానికి ప్రభుత్వానికి సహకరించాలని ఈ సభలో కొద్దిపాటిపరిమితులనూ, క్రమశిక్షణనూ విధిస్తేఓర్చుకోవాలనీ ఆయన పారిశ్రామికులకు విజ్ఞప్తి చేశారు

శీఘ్ర పారిశ్రామికాభివృద్ధికి కావలసిన వనరులు అనేకం ఆంధ్రప్రదేశ్‌లోఉన్నాయని, వ్యవసాయిక రంగంలోనేకాక ఖనిజ ఆటవికసంపదలుకూడా సమృద్ధిగా ఉన్నాయని. అయినా పారిశ్రామికంగా ఈ రాష్ట్రం వెనుకబడిఉన్నదని ఆయన అన్నారు

మాతనంగా పరిశ్రమలను స్థాపించదలచుకున్న వ్యక్తి పారిశ్రామికంగా అభివృద్ధిలెందిన ప్రాంతానికే తరలివెళ్ళే మన సత్యాన్ని విడనాడాలని ఆయన కోరారు

సత్వర పారిశ్రామికాభివృద్ధికిగాను కార్మికులు, యాజమాన్య వర్గాలమధ్య కనీసం ఐదు సంవత్సరాలకాలం పారిశ్రామిక శాంతికోసం ఒప్పందం అవసరమని ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు శ్రీ మోడి తమ ప్రసంగంలో సూచించారు రాష్ట్రప్రభుత్వాలు ఇతోధికంగా, కొత్త పరిశ్రమలు స్థాపించదలచిన వారికి సౌకర్యాలు సమకూర్చాలని ఆయన సూచించారు

పారిశ్రామిక లైసెన్సుల మంజూరికి సంబంధించిన పరిమితిని కోటి రూపాయలకంటేకూడా పెంచాలని ఆయన కోరారు

ఉత్పత్తిదారుల సంస్థ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎస్ కార్తీకేయన్ సభ్యులకు స్వాగతం చెప్పారు

మహారాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్ కె సోమయ్య వందన సమర్పణ చేసారు

విద్యుచ్ఛక్తి బోర్డు సూపర్ వైజర్ల రెగ్యులరైజేషన్

ఇంజనీర్ల సంఘం జిల్లా కార్యదర్శి విజ్ఞప్తి

హైదరాబాద్ జూలై 21

1967లో సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికై చేసిన విద్యుచ్ఛక్తి బోర్డు సూపర్ వైజర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయటం విషయంలో అవసరమైన అన్ని వివరాలూ గత సంవత్సరం నవంబరులోనే ప్రభుత్వం అందజేసినప్పటికి ఇప్పటి వరకూ విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీర్ ఏమీ చర్యతీసుకోనందుకు రాష్ట్ర ఇంజనీర్ల సంఘం జిల్లాకార్యదర్శి శ్రీ పి. వీరాచారి తమ అసంతృప్తిని వ్యక్తంచేస్తూ త్వరలో తగు చర్యతీసుకొనగలందులకై చీఫ్ ఇంజనీరుకు విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక వివాదం

సికింద్రాబాద్, జూలై 21

సికింద్రాబాదులోని ప్రాగాటూల్స్ సంస్థ యాజమాన్యానికీ, ఉద్యోగి శ్రీ సి. భాగయ్యకూ మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కారం నిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నివేదించింది.

హైకోర్టు కొత్త రిజిస్ట్రారు నియామకం

హైదరాబాద్, జూలై 21 (యు ఎస్.ఐ)

హైకోర్టు రిజిస్ట్రారుగా శ్రీ కె వెంకటేశ్వరరావును ప్రధాన న్యాయమూర్తి నియమించారు

శ్రీ వెంకటేశ్వరరావు ఇంతవరకు కర్నూలుజిల్లా-సెషన్స్ జడ్జిగా పని చేసారు

ఐదవతరగతినుండి ఇంగ్లీషు బోధన

ప్రభుత్వ ప్రతిపాదనపై విద్యామంత్రి వివరణ

(ఆంధ్రభూమి పత్రికిధి)

హైదరాబాద్, జూలై 21

ఇప్పటివలె మూడవ తరగతినుండి కాక ఐదవతరగతినుండి ఇంగ్లీషు భాషా బోధన ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది

విద్యామంత్రి శ్రీ పి వి నరసింహారావు రాష్ట్ర విధాన పరిషత్తులో నేడు విషయం వెల్లడించారు,

అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో హెడ్మాస్టర్లుగా నియమించడానికి బి ఇడి పోస్టులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు మంత్రి చెప్పారు

నక్సలైట్ల నిర్మూలనకై విశేష కృషిచేసిన పోలీసులకు బహుమతులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 21

నక్సలైట్ చర్యల అణచివేతలో సమర్థవంతంగా కృషిచేసినందుకుగాను శ్రీకాకుళంజిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నియమితులైన 28మంది పోలీసు సిబ్బందికి మొత్తం పదిహేను వేల రూపాయల బహుమతిని అందజేసారు

రాష్ట్ర విధాన సభలో నేడు స్వర్ణ వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా హోమ్‌మంత్రి శ్రీజె వెంగళరావు ఈ విషయాన్ని తెలియజేసారు.

2900 అత్యున్నత తలహుమతి ఒకరికి ఇన్స్పెక్టర్‌కు లభించినదనీ, ఒకరు పోలీసుకు చెందిన సబ్-ఇన్స్పెక్టర్‌కు, ఒకరొకానిస్టేబుల్‌కు ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల బహుమతి లభించినట్టు మంత్రి తెలిపారు.

దీర్ఘకాలిక యుద్ధమైతే ప్రజల మద్దతు ఉండదని 1963 లోనే సి.ఐ.ఎ హెచ్చరించినట్టు వెల్లడి

న్యూయార్క్, జూలై 21 (ఎ.పి)

వియత్నామ్ యుద్ధం దీర్ఘకాలం సాగితే అమెరికా ప్రజలలోనే విభేదాలు ఏర్పడి చివరకు ఆ యుద్ధానికి ప్రజల మద్దతు లేకుండాపోయే ప్రమాదం ఉన్నదని 1963వ సంవత్సరంలోనే రక్షణ శాఖను అమెరికా గూఢచారి సంస్థ హెచ్చరించినట్టు కిరంట్ నేవనల్ రివ్యూ వెల్లడించినది.

ఒకటి లేక రెండు సంవత్సరాలలో ముగిసేట్టుగానే వియత్నామ్ యుద్ధాన్ని కొనసాగించాలనీ, దీర్ఘకాలికమైతే అమెరికా ప్రజల మద్దతు క్రమక్రమంగా సన్నగిలి చివరకు పూర్తిగా వ్యతిరేక మవుతుందని గూఢచారి సంస్థ అంచనాచేసినట్టు ఆ పత్రిక ప్రచురించిన రహస్య వృత్తాలలో తెలిపారు

ఒకటి లేక రెండు సంవత్సరాలలో ఉనక యుద్ధం ముగిసేట్టుచేస్తే ప్రజల నుండి వచ్చే విమర్శ అంత తీవ్రంగా ఉండదనికూడా గూఢచారిసంస్థ తెలిపినది

పాకిస్తాన్‌లో నాలుగు నెలల్లో ప్రజాప్రతినిధులకు అధికారం అప్పగింత

భుట్టో ఆశాభావం

న్యూఢిల్లీ, జూలై 21 (యు ఎస్ ఐ)

ప్రజా ప్రతినిధులకు అధికారం అప్పగించుతానని చెసిన వాగ్దానాని, పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ నాలుగునెలలలో నెరవేరుస్తారని పీపుల్స్ పార్టీ నాయకుడు భుట్టో ఆశాభావం వెలిబుచ్చారు

ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారమార్గం ప్రజాప్రతినిధులకు అధికారం అప్పగించడమేనని భుటో అన్నారు అధికారాన్ని బదిలీచేసే విషయంలో తనపార్టీకి యాహ్యాఖాన్‌కుమధ్య ఒప్పందం ఉన్నదనిఆయన అన్నారు

తగిన సమయంలో ఈ ఒప్పందం అమలుజరుగుతుందనీ ఆయన ఆశాభావం ప్రకటించారు.

పాకిస్తాన్ సైనికులను వధించి చివరకు మృతి చెందిన బంగ్లా స్త్రీలు

కలకత్తా, జూలై 21 (యు.ఎస్.ఐ)

తమపై అత్యాచారం జరుపబోయిన నలుగురు పాకిస్తానీ సైనికులను మట్టుపెట్టి చివరకు ఇతరపాకిస్తానీ సైనికుల చేతుల్లో మృతిచెందిన నలుగురు బంగాదేశ్ మహిళల గాథ ఇప్పుడు తెలియవచ్చింది

పాకిస్తానీ సైనికులు ఉత్తరఫిరోజ్‌పూర్ గ్రామంలో ప్రవేశించి లూటీలు, మానభంగాలు సాగించడం ప్రారంభించారు నలుగురు స్త్రీలు పాకిస్తానీ సైనికులలో కొందరిని తమ వెంటనే ఒంటరి ప్రదేశానికి తీసుకుపోయి అక్కడి వారిలో నలుగురిని తమవద్దనున్న రివాల్వర్లతో కాల్చివేసారు. అయితే పాకిస్తానీ సైన్యంలోనిమిగిలినవారు అనలగురుస్త్రీలను వెంబడించివేసారు గ్రామంయావత్తును నేలమట్టం చేసారు

నల్లగొండలో కవి సమ్మేళనం

నల్లగొండ, జూలై 21

స్థానిక గ్రంథాలయంలో యువరచయితల సమితి గ్రంథాలయంవారు ఇటీవల కవిసమ్మేళనం ఏర్పాటుచేసారు ఈ కార్యక్రమానికి అంగాపులారెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీ కె చిన్న వెంకటరామారావు నేటి సాహిత్యం గురించి మాట్లాడారు: తరువాత దాదాపు 27మంది కవులు కవితాగానంచేసారు ఇందులోశ్రీయుతులు కె చిన వెంకటరామారావు యాదగిరిరెడ్డి లి రాములు, నంగయ్య లక్ష్మయ్య, వెంకటప్ప నాగేశ్వరరావు, మొదలైనవారు పాల్గొన్నారు ఎక్కువమంది కవులు బంగ్లాదేశ్‌పై తమ కవితలను చదివారు

'చైనా పర్యటనకోసం ఏవిధమైన ఒప్పందాలు కుదుర్చుకోలేదు'

నిక్సన్, కిసింగర్‌ల ప్రకటన

వాషింగన్, జూలై 21 (ఎ పి)

నిక్సన్ చైనా పర్యటనకు అనుకూల వాతావరణం కల్పించే నిమిత్తం చైనాతో విధమైన ఒప్పందం కుదుర్చుకోలేదని నిక్సన్ ఆయన సహాయదారు కిసింగర్ ప్రకటించారు

ఏ విధమైన ఒప్పందాల కుదుర్చుకోలేదని కిసింగర్ నిన్న పార్లమెంటులోని రిపబ్లికన్ నాయకులకు స్పష్టం చేసినట్టు సెనేటర్ గార్డన్ తెలిపారు.

పి. వి. నరసింహారావుకు త్వరలో సన్మానం

విజయవాడ, జూలై 21

భారతీయ జ్ఞానపీఠం అవార్డు లక్ష రూపాయల బహుమతి గ్రహించిన సందర్భంలో కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు ఆయన రచించిన వేయిపడగలు నవలను సహస్రఫణ్ అనుపేరుతో హిందీలోనికి అనువదించి ఉత్తమ హిందీ అనువాదకులుగా కేంద్రప్రభుత్వం వారి ప్రథమ బహుమతినందుకొన్న విద్యాశాఖ మంత్రి శ్రీ పి వి నరసింహారావుకు దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్ర రాష్ట్ర ఆధ్వర్యాన విజయవాడలో ఈనెల 24వ తేదీ ఆదివారం సాయంకాలం విజయవాడ రాష్ట్రమోహన్ గ్రంథాలయంహాలులో సన్మానం జరపాలని దక్షిణభారత హిందీ ప్రచారసభ అదిరోజు మధ్యాహ్నం మాధవరంలో శ్రీ పి. వి. నరసింహారావుదక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖచే నడుపుచున్న హిందీ టీచర్స్ ట్రైనింగ్ కాలేజికి ప్రారంభోత్సవంచేస్తారు అదే సందర్భంలో కళాశాలలో ఉన్నశాస్త్రీ చిత్రపటావిష్కరణము విద్యాశాఖామాత్యులు జరుపుదురు.

ఊటూర్‌లో గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు

(ఆంధ్రభూమి విలేకరి)

ఊటూరు, జూలై 21

ఆదిలాబాద్ జిల్లా ఊట్నూరు తాలూకాలో నివసించే కొండజాతి ప్రజానీకము సంక్షేమాలను చూచే నిమిత్తం విశాఖపట్నంలోని గిరిజనాభివృద్ధి సంస్థ ప్రధాన ఇన్చార్జ ఒక శాఖను నిర్వహిస్తున్నారు ఇన్చార్జ నివసించే గిరిజనులకు ఆర్థికాభివృద్ధి, తిండిగింజలు సత్వావసర వస్తువులు చౌకధరలో సరఫరా చేయడం ఈ సంస్థ ముఖ్యోద్దేశాలు

సంస్థ ద్వారా గిరిజనులకు తిండి గింజలు సరఫరా చేయుటకై ఊట్నూరు, హస్నాపూర్ నార్నూర్, సిర్పూర్, భీమ్‌పూర్, దస్నాపూర్ మొదలైన గ్రామాలలో చౌక డిపోలను ప్రారంభించడం జరిగింది కానీ ఇన్ని డిపోల్ద్వారా ప్రజానీకానికి ఎన్ని సౌకర్యాలు కలుగవచ్చో అన్ని కలుగడం లేదు ఊట్నూరులో నియమించిన గిరిజనాభివృద్ధి కార్యాలయానికి తిండిగింజలు దిగుమతి చేయడానికి లేదా తర వనువులు తెప్పరావడానికి ఒకే ఒక లీడ్‌ను కేటాయించారు ఒకే వేళ ఇన్ని దుకాణాలకు లిరిగడానికి సరిపడ డములేదు విశాఖపట్నం గిరిజన సంస్థ నుండి తగు నిధులు పెద్దమొత్తాలలో కేటాయించక పోవటం మూలంగా సరోజన కావలసిన సరకులు చిన్నవారక్కడ మేడ మెన ఆదిలాబాద్‌లోనే కొనడం జరుగుతున్నది దీనివలన గిరిజనులు లేదా తర ప్రజలు ఈ డిపోలనుండి చౌకధరకు సరకులు పొందలేక పోతున్నారు

అమ్మకం

4 రోటరీలు, ఒక ఎలక్ట్రిక్ మోటర్ 30 హెచ్ పి. ఫిల్టరుమిషన్ కొబ్బరికోసే మిషన్ కలిగివున్న ఒక పూర్తి కొబ్బరి నూనెమిల్లు హైదరాబాద్ నగరానికి 10 మైళ్ళ దూరంలో వున్నది మంచిస్థితిలో గలదు.

దరఖాస్తులు బాక్స్ నెం పి బి: 2 కేరాఫ్ ఆంధ్రభూమికి పంపవలెను

ఎఫ్. కె. ఇంటర్నేషనల్‌వారి "అపరాధ్" చిత్రం సెట్టుమీద ఫిరోజ్ ఖాన్ రిహార్సల్ చేస్తున్న దృశ్యం

అపూర
కాల్‌దర్వాజా హైదరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-30 గం
సతీ సులోచన
ఎన్ టి రామారావు, అంజలి
ఎస్ వి రంగారావు

సుదర్శన్
నేడు ఉదయం 11-30 ఆట
దేవాంతకుడు
ఎన్ టి రామారావు, కృష్ణకుమారి
ఎస్ వి రంగారావు, రమురామయ్య
స్త్రీలకు 50 పైసల వసతి ప్రత్యేకం
తదుపరి మార్పు: థ్రూ కైలాస్

6వ సంయుక్త వారం
శ్రీమతి సమర్పించు
కళా ఎంటర్‌ప్రైజెస్:
అధికార్
(ఈస్ట్‌మన్‌కలర్)
సంగీతం: ఆర్. డి బర్మన్
శోకకుమార్ నంద దేవముఖర్జీ
రామా హైట్స్, ప్రాణ్
అశోక్ కల్పన
హైదరాబాద్ కవాడిగూడ
రోజూ 3-15, 6-30, 9-30
—ఆగ్లీత్ డిస్ట్రిబ్యూటర్స్

6వ సంయుక్తవారం

ఆదర్శ కళాచిత్రము వారి...
మోజులవేలు
జి.వి.కృష్ణగిరిరావు * జి.ఎన్.విజయబాబు
ప్రభాత్ రాజేశ్వర్
కాచిగూడ నికిందరాబాదు
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30
సుందర్-ఖమ్మం
శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్

Prabhat
ప్రతిరోజూ ఉదయం 11 30 ఆట
పెళ్ళినాటి ప్రమాణాలు
నాగేశ్వరరావు, జమున,
ఎస్ వి. రంగారావు

రహత్
ప్రతిరోజు ఉదయం 10-30గం
అత్తగారు కొత్తకోడలు
తా: కృష్ణ, హరనాథ్, రాజబాబు
విజయనిర్మల, సూర్యకాంతం
స్త్రీలకు ప్రత్యేక క్లాసు కలదు
రేటు: 0-60 పైసలు

KALPANA
THEATRE DELUXE
22, 23, 24, 25 తారీఖులు
ఉదయం 11-30 గం
తిక్క శంకరయ్య
తా: ఎన్ టి రామారావు జయలలిత
కృష్ణకుమారి నాగభూషణం పద్మనాభం

బాలాజీ (ముషీరాబాద్)
నేడే చూడండి
ఉదయం 11-00 గం
మెరుపువీరుడు
తా: కాంతారావు రాజశ్రీ, లక్ష్మి,
రాజబాబు, రాజవాల

నేడే చూడండి నేడే చూడండి
జి. పి. సిప్పీస్:
అందాజ్ (ఈస్మన్ కలర్)
పమ్మికపూర్, హేమమాలిని అరుణఇరాణీ అభిలట్టాచార్య, దేవిడ్,
ప్రత్యేకంగా కనువిందు: రాజేష్‌ఖన్న, సిమి గ్రోవర్ సహనిర్మాత, ఆజీర్
మా: 3-15, 6-30, 9-30
జమరుద్ షామ్
(ఎయిర్‌కండిషన్డ్) హైదరాబాద్ (ఎయిర్‌కండిషన్డ్) హైదరాబాద్
సుధ-షాలిబండ సంగీత్
(ఎయిర్‌కండిషన్డ్) సికందరాబాద్
3-00, 6-15 9-30
రాజశ్రీ పిక్చర్స్ (పై) లిమిటెడ్ రిలీజ్

జెమినీ సమర్పించు
కళ్యాణ మంటపం
మధుమూవీస్
దర్శకత్వం: వి. మధుసూదనరావు
10వ సంయుక్త వారం
దీపక్ ప్యారడైజ్
హైదరాబాదు సికందరాబాదు
రోజూ 3 ఆటలు 3-00, 6-15, 9-30
దుర్గాకళామందిర్-వరంగల్

పూనా వ్యవసాయ విద్యార్థులకు మహారాష్ట్ర విద్యార్థిమండలి మద్దతు

కొల్హాపూర్ జూలై 21 (యు ఎన్ ఐ)

పూనాలోని మహాత్మాపూలే వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు జరుపుతున్న సమ్మెకు మద్దతుగా ఈ నెల 25వ తేదీ తరువాత ఒకరోజు సమ్మెజరపాలని వ్యవసాయిక కళాశాలల విద్యార్థులు నిర్ణయించారు

మహారాష్ట్ర విద్యార్థిమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ క్రాంతిషా ఈ విషయం వెల్లడించారు

సమ్మెజరుపుతున్న విద్యార్థులకు పూర్తి సౌభ్రాతృత్వ సహకారాలు అందజేస్తామని స్థానిక విద్యార్థుల, యువజనుల సమన్వయ సంఘం సభ్యుడు శ్రీ అజిత్‌పాటిల్ హామీ ఇచ్చారు

వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ దర్శనాలను నిరసనను ప్రదర్శన జరిపారు



బంగ్లాదేశ్ శరణార్థుల నిధికై ధనసేకరణకు బరోడాకు చెందిన హృదయాళిపార్టీ వారు చేసిన సంగీత కచేరిని ఎ. పి. సి. సి ప్రెసిడెంట్ నర్సారెడ్డి ప్రారంభిస్తున్న దృశ్యం

విధానసభలో విద్యార్థుల పాతి ధ్యానికై విజ్ఞప్తి

విజయవాడ జూలై 21 (పి. టి ఐ)

రాష్ట్ర విధాన సభలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆంధ్ర విద్యార్థి కాంగ్రెస్ నేడు విజ్ఞప్తి చేసింది

ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు అను బంధ కళాశాలలకు చెందిన 160 మంది ప్రతినిధులు తక్కెడ జరుగుతున్న విద్యార్థి కాంగ్రెస్ సమావేశానికి హాజరవుతున్నారు

విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడైన శ్రీ వి వెంకటరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

హుజూరాబాద్ హరిజన కాలనీలో పాఠశాల ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్ జూలై 21

హుజూరాబాద్ హరిజన కాలనీ 'ముత రాసి' పాంతాలలో వాడ నమితి వారు పాఠశాలలను ఏర్పాటు చేసారు

బాక్ అభివృద్ధి అధికారి శ్రీ ఎస్ మోతీరాం ఈ పాఠశాలలకు ఇటీవల ప్రారంభోత్సవం చేసారు.

పూర్వ మధ్యలోనే బంగ్లా ప్రజలపై సైనిక చర్యకు యాహ్యాఖాన్ పిలుపు

న్యూఢిల్లీ, జూలై 21 (యు ఎన్ ఐ)

తూర్పు బెంగాల్ సమస్య పరిష్కారానికి సైనిక చర్య ఒక్కటే మార్గమని సైన్యాధికారులు చెప్పిన మాటపై గత మార్చి నెలాఖరులో కాకుండా అసలు ఆ నెల మధ్య పాంతంలోనే తూర్పుబెంగాల్ ప్రజాస్వామ్యాన్ని అణచి వేయాలని యాహ్యాఖాన్ ఆదిలో భావించినట్లుండన్ టైమ్స్ పత్రికా ప్రతినిధి తెలిపారు

సైనికచర్య గెలుస్తున్న అనంతరమే ప్రజల సాయుధ పోరాటపు సారంభమైనదని తూర్పుబెంగాల్ వర్గీయులు వచ్చిన ఆ ప్రతినిధి తెలిపినట్లు బి.బి.సి ప్రసారం చేసినది. తూర్పు బంగాల్‌లోని కొన్ని తరగతుల ప్రజలపై చర్యకు ఒకపద్ధతి ప్రకారం సైన్యాన్ని తరలించారని ఆ ప్రతినిధి తెలిపారు

సైనికచర్య గెలుస్తున్న అనంతరమే ప్రజల సాయుధ పోరాటపు సారంభమైనదని తూర్పుబెంగాల్ వర్గీయులు వచ్చిన ఆ ప్రతినిధి తెలిపినట్లు బి.బి.సి ప్రసారం చేసినది. తూర్పు బంగాల్‌లోని కొన్ని తరగతుల ప్రజలపై చర్యకు ఒకపద్ధతి ప్రకారం సైన్యాన్ని తరలించారని ఆ ప్రతినిధి తెలిపారు.

పశ్చిమబెంగాల్‌లో 3 లక్షల మంది కార్మికుల సమ్మె

కలకత్తా, జూలై 21 (యు ఎన్ ఐ)

కరువుభత్యంలో 12 రూపాయల కోత విధింపును ఉపసంహరించాలని పశ్చిమబెంగాల్ పరిధిలోని ఇంజనీరింగ్ పరిశ్రమలో గల ప్రమాదకర శాఖల మంది కార్మికులు నిన్న ఒక రోజు సమ్మె జరిపారు

సమ్మె పూర్తిగా విజయవంతమైనట్లు సిఐటియు ప్రతినిధి ఒకరు చెప్పారు

నేడు ఆరోగ్యమంత్రి గృహంవద్ద వైద్యశాఖ సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాద్, జూలై 21

రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ సిబ్బంది సంఘానికి పరిగణన లభించవలయాలని కోరుతూ నగరంనుండి జిల్లాలనుండి వందలాది సిబ్బంది సంఘం ప్రతినిధులు రేపు సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి గృహం ఎదుట ప్రదర్శనలు ఆయనకు ఒక విజ్ఞాపనపత్రాన్ని అందజేయనున్నట్లు సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ హనీనాథ రాష్ట్రనేడొక పత్రికాప్రకటనద్వారా తెలియజేశారు

మిల్కు ప్రాజెక్టు సిబ్బంది సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 21

మిల్కు ప్రాజెక్టు సిబ్బంది సమస్యల పరిష్కారానికి మిల్కు ప్రాజెక్టు నుండి ముఖ్యమంత్రి నివాసం వరకూ సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ హనీనాథ రావు ఉపాధ్యక్షులు శ్రీయుతులు బి నరసింహ ఎస్ పాండు ప్రత్యేక సభ్యులైన శ్రీ ఎస్ నారాయణ, శ్రీ టి అంజయ్యల నాయకత్వంలో సిబ్బంది ఊరేగింపుగా వెళ్ళి ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు

రోజువారీ సందర్శనం, ప్రాజెక్టులోని సిబ్బందిగా నిర్ణయించాలని పీఆర్ఆర్‌లోని ఐటి ప్రమోషన్ ఇవ్వాలని మూడు జతల దుస్తులు ఇవ్వాలని, అనుబంధంగల వర్కర్లకు జీతాలు హెచ్చించాలని వారు తమ విజ్ఞాపన పత్రంలో కోరారు

అనుమతి లేకుండా బంగ్లాదేశ్‌పై నివేదిక ప్రచురణ

ప్రపంచబ్యాంకు విచారణ

న్యూఢిల్లీ జూలై 21 (యు ఎన్ ఐ)

తూర్పుబెంగాల్ పరిస్థితిని పరిశీలించి ప్రపంచబ్యాంకు అధికారులు సమర్పించిన నివేదికను అనుమతిలేకుండా అమెరికన్ పత్రిక ప్రచురించడంపట్ల విచారం ప్రకటిస్తూ యాహ్యాఖాన్‌కు ప్రపంచబ్యాంకు ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

తైవాన్‌కు ఇచ్చిన వాగ్దానాల అమలుకు నిక్సన్ హామీ

వాషింగ్టన్, జూలై 21 (ఎ పి)

సైనిక సహాయం విషయంలో తైవాన్‌కు చేసిన వాగ్దానాలను అమెరికా నిలబెట్టుకుంటుందని హామీ ఇస్తూ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చాంగ్-కై-షేక్‌కు ఒక వ్యక్తిగత సందేశం పంపినట్లు లైట్‌హౌస్ ప్రతినిధి చెప్పారు

పెకింగ్ సందర్శించనున్నట్లు ప్రకటించిన అనంతరం నిక్సన్ ఈ సందేశం పంపారు.

దీనికి సంబంధించిన వివరాలను తెలిపేందుకు లైట్‌హౌస్ ప్రతినిధి నిరాకరించారు.

పేదరిక నిర్మూలన కృషికి అంతర్జాతీయ శరణార్థుల రాకపై ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జూలై 21 (యు ఎన్ ఐ)

దేశంలో దారిద్ర్యనిర్మూలనకు ప్రభుత్వం కృషిచేస్తున్న తరుణంలో బంగ్లాదేశ్ సమస్యవచ్చి పడిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు.

బంగాదేశ్ విషయంలో ప్రభుత్వవిధానానికి మద్దతునివ్వవలసినదిగా తమను సందర్శించడానికివచ్చిన వ్యక్తులతో పంచి పనంగిన్లు ప్రధాని విజ్ఞప్తిచేసారు

శరణార్థులు రావడంతో ఎదురవుతున్న సమస్యలను స్వార్థ పయోజనాలకు వినియోగించుకోవాలని కొన్ని పక్షాలవారు ప్రయత్నిస్తున్నారని బంగాదేశ్‌లో అత్యాచారాలు హింసలు ప్రజలకోసం మాత్రమే కాకుండా జరిగాయని ఒక్క హింసలు మాత్రమే అత్యాచారాలు జరిగినట్లు కొట్టిపారేయలేమని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో 3 లక్షల మంది కార్మికుల సమ్మె

కలకత్తా, జూలై 21 (యు ఎన్ ఐ)

కరువుభత్యంలో 12 రూపాయల కోత విధింపును ఉపసంహరించాలని పశ్చిమబెంగాల్ పరిధిలో గల ప్రమాదకర శాఖల మంది కార్మికులు నిన్న ఒక రోజు సమ్మె జరిపారు

సమ్మె పూర్తిగా విజయవంతమైనట్లు సిఐటియు ప్రతినిధి ఒకరు చెప్పారు

పామర్రులో ఇపటూరి సానందారాధ్యులవర్ధంతి

పెడన, జూలై 21

కృష్ణాజిల్లా పెడనలోని శ్రీ సుబ్రహ్మణ్య కల్యాణమండపంలో ఇటీవల భారతీయమత ఆదర్శాన భారతీ సన్మాన సంఘం మాజీ అధ్యక్షుడు, శివపురాణం అధ్యక్షుడు శ్రీ ఇపటూరి సానందారాధ్యుల ద్వితీయ వర్ధంత్యుత్సవం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు శ్రీ దిట్ట కవి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు

శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, మంటపాల వెంకటపిచ్చయ్య, గుళ్ళపల్లి రామబ్రహ్మం, టి కొటారెడ్డి టి పీరాంజనేయులు ప్రభృతులు శ్రీ సానందారాధ్యుల సారస్వత సేవలను కొనియాడారు

శ్రీ దుర్గా మల్లికార్జునరావు వందన సమర్పణ చేసారు

16వ సంయుక్త వారం
శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్:
సతీ అనసూయ
ఈస్మన్ కలర్
జమున, శారద, కాంతారావు, శోభనబాబు రాజబాబు, త్యోతిలక్ష్మి,
రోజూ 2-30, 6-15, 9-30
సాగర్-అబిడ్స్, హైదరాబాద్

నేడే చూడండి నేడే చూడండి
విశ్వభారతి ప్రొడక్షన్స్
శ్రీమంతుడు
దర్శకత్వం: పెద్దిపల్లి రాధాకృష్ణమూర్తి



వెంకటేశ్ రీగల్ అలంకార్
(ఎయిర్‌కండిషన్డ్) హైదరాబాద్ పరంగల్ నల్గొండ
రోజూ 3 ఆటలు మా: 2-30, 6-00, 9-30
రామా అంబేద్కర్ ప్యారడైజ్ అశోక్ నటరాజ్
వరంగల్ ఖమ్మం సికింద్రాబాద్ సికింద్రాబాద్
అడ్వాన్స్ బుకింగ్: వెంకటేశ్‌లో: మా: 11-00 నుండి 1-00 గంటల,
సా: 4-00 నుండి 7-00 గంటలు
ఇతర థియేటర్లలో ఆటల వేళలో

నేడే 50వ రోజు
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
వెన్నెలలాంటి వలపు... వలపు తలపులాంటి సంగీతం... సంగీతంలా సాగిపోయే తీయని కథ
అన్నపూర్ణ థియేటర్స్ సమర్పణ
అమాయకురాలు



నిర్మాత D. మధుసూదనరావు B.A., దర్శకుడు V. మధుసూదనరావు
అన్నపూర్ణ ఫిలిమ్స్ వంశీ
బసంత్-హైదరాబాద్ సెలెక్ట్-బాలాజీ పద్మావతి ఖమ్మం

ఆకాశవాణి

శుక్రవారం
23-7-1971

హైదరాబాద్-ఏ

405.4 మీ (740 కిలోసై)
62.60 మీ (4800 కిలోసై)

ఉ: 6-25 నుండి 7-45 వరకు 42.02 మీ (7140 కిలోసై)
ఉ: 8-00 నుండి 9-30 వరకు 42-02 మీ (7140 కిలోసై)
ఉ: 9-45 నుండి సా: 5-15 వరకు 62.60 మీ (4800 కిలోసై)
సా: 6-30 నుండి రా: 10-35 వరకు

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం, మంగళధ్వని 6-10 భక్తిరంజని 6-40 సూక్తి ముక్తావళి 6-50 స్తుతిమాల 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధి మార్గము 7-40 విరామ సంగీతం 7-45 సంకీర్తన 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 వి. కృష్ణస్వామి: వయొలిన్ పార్వతికుమార-నాటకురంజని సామోదం-రామప్రియ జనని-పై ర వి 9-00 వాతావరణ మూదన ప్రసార నమా ప్రి

ప్రసారము 2

మ: 11-45 ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరుణిమండలి శ్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూదన లలిత సంగీతం వోలేటి జయదేవ్ 2-10 ఉన్నత పాఠశాలకు 2-30 ప్రసార నమా ప్రి.

ప్రసారము 3

సా: 5-30 లలిత సంగీతం 'దారం డోయ్' సంగీతరూపకం నుండి కొన్ని గేయాలు 5-50 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 హైదరాబాద్ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపటి మార్తమే) 6-25 వ్యవసాయదారులకు వారా ప్రసారం 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయము, గృహ నిర్వహణ 7-30 చిత్రసీమ 7-45 సమకాలీన భారతి 8-00 చిత్రసీమ 8-30 విరామ సంగీతం 8-45 జి. వి శ్రీరాములు: సితార్ 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 భారత్ భారతి 9-30 విజయవాడ వలె 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మూదన, జనగణమన ప్రసార నమా ప్రి

హైదరాబాద్-బి

317.4 మీ (1880 కిలోసై)

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం 6-10 భక్తి సంగీతం 6-25 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-15 హిందూస్థానీ సంగీతం యువతాజీ 7-15 ఉర్దూలో కార్యక్రమము చిత్రసీమ ఆంగ్లములో కార్యక్రమము ఫిల్మిగానే 9-00 ప్రసార నమా ప్రి

ప్రసారము 2

మ: 2-00 పద్మావతి గోష్ఠి: 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సిస్టర్ హుస్సేన్ బాన్ 2-30 వి. కుప్పస్వామి వయొలిన్ సరస్వతి- సరస్వతి నీదయారాద-తోడి లాలందరే-వలజి 3-00 ప్రసారము నమా ప్రి

ప్రసారము 3

యువవాణి: 4-30 కర్ణాటక సంగీతం చిత్రసీమ హిందూస్థానీ సంగీతం. చిత్రసీమ, కర్ణాటక సంగీతం. ప్రశ్నోత్తర కార్యక్రమము. ఫిల్మ్‌గానే నాటక లలిత సంగీతం 5-15 మరాటీ కార్యక్రమము 5-45 హిందీలో వార్తలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార నమా ప్రి

విజయవాడ

357.1 (840 కి.సై)

ప్రసారము 1

ఉ: 6-00 వందేమాతరం, భక్తి దయం. ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని: 6-40 అంగములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 పొలంపనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 హైదరాబాదీయ సంగీతం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార నమా ప్రి

ప్రసారము 2

మ: 11-45 ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలకు గ్రంథ పరిచయము సీతా చంద్రిక ప్రసంగం 12-05 చిత్రతరంగిణి 12-30 కార్మికుల కార్యక్రమము ఫిల్మ్ సంగీత్ మోటారు డ్రైవర్‌తో పరిచయం విశేషాలు 1-00 తరుణమండలి కదంబ కార్యక్రమము సమర్పణ: విమెన్స్ లర్నింగ్ క్లబ్స్ 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 పనిదినపంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూదన 2-01 విరామ సంగీతం 2-10 ఉన్నత పాఠశాలలకు 2-30 ప్రసార నమా ప్రి

ప్రసారము 3

సా: 5-30 హైదరాబాద్ వలె 5-55 సామాజిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 హైదరాబాద్ వార్తలు 6-15 పద్మావతం. టి కోదేశ్వరరావు 6-25 వ్యవసాయదారులకు వారా ప్రసారం 6-30 చిత్రతరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు గ్రామీణ రేడియో గోష్ఠి పశ్చిమజిల్లాలు ఒంగోలు జిల్లాలో నర్వ వరిపాటు ఎరువుల వాడుక ప్రసంగం మార్కెట్ ధరలు వాతావరణ వివరాలు 7-45 యువభారతి 8-25 నేడు పార్లమెంటులో 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 భారత భారతి అవ్వయ్యార్ ప్రసంగం వింజమూరి శివరామరావు 9-30 నర్తనశాల కథాకాలక్షేపం ఇనుమెల్ల నడికోటసెదుల్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, వసార నమా ప్రి.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, I.M.E.E. Editor: Gora Sastry.